ప్రజాశక్తి
బుధవారం 5 జులై 2023
8 పేజీలు


విశాఖపట్నం


అనకాపల్లి

బతుకులు మార్చమంటే... భవనాలే మార్చేస్తారా?



- సచివాలయాలుగా సామాజిక భవనాలు
- అమర్‌నగర్, ఇందిరానగర్, భీమ్‌నగర్, భానోజీనగర్‌లో దళితుల కమ్యూనిటీ హాళ్లు పీకేశారు!

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థకు అవసరమైన కార్యాలయాల కోసం దళితుల సామాజిక భవనాలనే టార్గెట్ చేస్తూ ప్రభుత్వం వెనక్కి లాక్కొంటుందా? అంటే విశాఖ నగరంలోని పలు ప్రాంతాల్లో ఇదే కనిపిస్తోంది. భారతీయ సమాజంలో అనేక రకాల వివక్షలు కొనసాగుతున్నాయి. దారిద్ర్యంతోపాటు, తరతరాలుగా సామాజిక వివక్షకు గురౌతున్న దళితుల అభ్యున్నతే తమ లక్ష్యమంటూ చెప్పని ప్రభుత్వం ఇంతవరకూ దేశంలోనే లేదని చెప్పొచ్చు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనితనం ఇంకా చెప్పాల్సిన పనిలేదు. గత ప్రభుత్వంలో కొంత... తన ప్రభుత్వంలో ఇంకొంత అన్నట్టుగా రాష్ట్రంలోని ఎస్సీ కార్పొరేషన్లను ఇప్పటికే నిర్వీర్యం చేసేశారు. దళితుల పిల్లల చదువుల కోసం కార్పొరేట్ స్కూళ్లలో ఇంతవరకూ ఉపయోగపడే బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్ (బిఎఎస్) కాన్సెప్ట్‌ను పూర్తిగా దెబ్బతీశారు. తాజాగా నగరం, పట్టణాల్లోగల సామాజిక భవనాలపై కళ్లు పడ్డాయి. సచివాలయాలకు కేంద్రాలుగా వీటిని మార్చేయడం కనిపిస్తోంది. దళితులే కదా! అడిగేవారుండరు! అన్న చందాన అధికార యంత్రాంగం కూడా ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తుతోంది. మరిన్ని మౌలిక వసతులు కల్పించడం ద్వారా సామాజిక బాధ్యతగా కమ్యూనిటీ భవనాలను తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం వాటిని వెనక్కి తీసుకునే పనిలో నిమగ్నమైందన్నది స్పష్టమవుతోంది. 'మా బతుకులు మార్చమని శతాబ్దాలుగా కోరుతుంటే.. మాకు కేటాయించిన భవనాలనే మార్చేస్తారా?' అంటూ దళిత జనం ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

ఎక్కడెక్కడ మార్పు చేశారు?

విశాఖ నగరంలోని 19వ వార్డు భానోజీనగర్, గంజిపేట, మహారాణిపేట, 32వ వార్డు భీమ్‌నగర్, 44వ వార్డు రైల్వే న్యూకాలనీ, 46వ వార్డు సంజీవయ్యకాలనీ, అమర్‌నగర్, ఇందిరానగర్, ఆర్అండ్‌బి ఏరియాలోని సామాజిక భవనాలు వార్డు సచివాలయాలుగా మారిపోయాయి. గాజువాక ప్రాంతంలోని వడ్లపూడి 87వ వార్డులోని జివిఎంసి సామాజిక భవన సముదాయంలో వడ్లపూడి-1, 2, 3 వార్డు సచివాలయాలను ఏర్పాటుచేసి నడుపుతున్నారు. ఇంకొన్ని చోట్ల సామాజిక భవనాలను ఆనుకునే సచివాలయాలు ఏర్పాటుచేసి నెమ్మది నెమ్మదిగా ఆక్రమించుకునే పరిస్థితి తీసుకురావడం కనిపిస్తోంది. భీమ్‌నగర్‌లోని సామాజిక భవనాన్ని నిరాశ్రయుల వసతి గృహంగా మార్చేశారు. 31వ వార్డు సామాజిక భవనంలో సచివాలయం కోసం సగం ఆక్రమణ జరిగింది. నగర పరిధిలో దళితుల సామాజిక కార్యకలాపాలకు, వారిపై జరిగే దురన్యాయాలపై నలుగురూ కూర్చొని చర్చించుకునే పరిస్థితి భవిష్యత్తులో ఉంటుందా? అనే అనుమానం కలుగుతోంది. సామాజిక మార్పు కోరుతూ జరిగే ప్రయత్నాల కోసం ఏర్పాటుచేసిన వేదికలను ఆక్రమిస్తే ఎలా? అంటూ పలువురు మేధావులు ప్రశ్నిస్తున్నారు.

విచారణలో జాప్యం

- ప్రమాద వాస్తవాలు వెలుగులోకి రాకుండా యత్నం
- సాహితీ ఫార్మా యాజమాన్య నిర్లక్ష్యమే కారణమంటున్న నిపుణులు
- ప్రమాద ప్రదేశాల్లో అన్‌స్కిల్డ్ కార్మికులు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో అచ్యుతాపురం డి నోటిఫై ప్రాంతంలోని సాహితీ ఫార్మాలో ప్రమాదం జరిగి మంగళవారం నాటికి ఐదు రోజులవుతున్నా ప్రమాదమెలా జరిగిందో అధికారులు వెల్లడించలేదు. యజమాన్యాన్ని రక్షించే ప్రయత్నంలో వాస్తవాలు వెలుగుచూడకుండా విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు. జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత అధికారులతో విచారణ కమిటీని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి ప్రమాదం జరిగిన 30వ తేదీన నియమించినప్పటికీ ఇంతవరకు ఆ కమిటీ విచారణ ప్రారంభించలేదు. ప్రమాద ప్రాంతంలోని భౌతిక స్థితి, శాంపిల్స్ విశ్లేషణ ద్వారా ప్రమాదమెలా జరిగిందో, రసాయన చర్యల్లో జరిగే ప్రక్రియలను అంచనావేసి ప్రమాదకారణాలను గుర్తించే అవకాశముంది. అందుకని ఇక్కడ ప్రమాద కారణాలను గుర్తించే అవకాశంలేకుండా విచారణలోనే జాప్యం ప్రదర్శిస్తున్నారు. సాల్వెంట్ శుద్ధి క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు నిపుణులు చెబుతుండగా, విద్యుత్ సరఫరాలో జరిగిన హెచ్చు, తగ్గుల వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు ఫార్మా మేనేజర్ చెప్పిన వాదనను పరిశ్రమల తనిఖీ అధికారులు బలపర్చుతున్నారు. భారీ పరిమాణంలో సాల్వెంట్ నిల్వకు సాహితీ ఫార్మాకు అనుమతుల్లేవని తెలుస్తోంది. కాలుష్యనియంత్రణ మండలి, పరిశ్రమలశాఖ తనిఖీ అధికారుల ఉదాసీనత ఈ ప్రమాదంలో కన్పిస్తోందన్న విమర్శలున్నాయి. చాలా రోజుల నుంచి ఈ కంపెనీలో తనిఖీలు నిర్వహించలేదని తెలిసింది. ప్రమాద ప్రదేశం వద్ద విద్యార్హతల్లేని వారిని పనిలో పెట్టుకోకూడదన్న కనీస నిబంధనలు యాజమాన్యాలు పట్టించుకోలేదు. సాహితీ ఫార్మా ప్రమాదంలో గాయపడిన ఏడుగురిలో చనిపోయిన నలుగురికి, చికిత్స పొందుతున్న ముగ్గురికి సరైన విద్యార్హత, నైపుణ్యంలేవని తెలిసింది.


కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న గాయపడ్డ కార్మికులు (ఫైల్)

తక్కువ జీతాలతో పనిచేసే అన్‌స్కిల్డ్ కార్మికులు

మిగతా 2లో..

సాహితీ ఫార్మా మృతులకు పోస్టుమార్టం

▶ వార్త 2లో..

నిర్వాసిత కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

▶ వార్త 4లో..

10, 11 తేదీల్లో అంగన్‌వాడీల 36 గంటల ధర్నా

▶ వార్త 2లో..


అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పద్మనాభరాజు, ఎంవిఎస్.శర్మ, రాజేశ్వరరావు, కామేశ్వరరావు

ఘనంగా అల్లూరి జయంతి

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

▶ వార్తలు 8లో

చెత్త పన్ను రద్దు చేసే వరకూ పోరాటం

సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

ప్రజాశక్తి -ములగాడ : చెత్తపన్ను రద్దుచేసే వరకూ పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు స్పష్టంచేశారు. చెత్తపన్ను, పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన జివిఎంసి 63వ వార్డు సచివాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి జగ్గునాయుడు మాట్లాడుతూ, చెత్త పన్ను చెల్లిస్తేనే ప్రభుత్వ పథకాలు వస్తాయని, లేకుంటే పోతాయని సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రభుత్వం ప్రజలను బెదిరిస్తోందన్నారు. టార్గెట్ ప్రకారము చెత్త పన్ను వసూలు చేయకపోతే సచివాలయ ఉద్యోగులను తొలగిస్తున్నారని తెలిపారు. ఒకవైపు విద్యుత్ భారాలు, మరో వైపు ఇంటి పన్నుల పెంపు, కొత్తగా చెత్త పన్ను తదితరాలను వేసి ప్రజలను ఎడాపెడా వాయిస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఆస్తి పన్ను చెల్లిస్తున్నందుకు జివిఎంసి ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్నారు. పారిశుధ్యం మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని తెలిపారు. అటువంటింది మళ్లీ కొత్తగా చెత్తకి పన్ను వేసి చెల్లించమనడం చట్ట వ్యతిరేకమన్నారు. చెత్త పనులు కట్టబోమని ప్రజలు తిరస్కరిస్తుంటే సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం చేసిన తప్పుకు సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్లను వేధించడం తగదన్నారు. అధికారులు బెదిరింపులకు వెరవకుండా ప్రజలు ప్రతిఘటన కొనసాగించాలని, సిపిఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ధర్నాలో సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, నాయకులు కె.పెంటారావు, ఎం.జయలక్ష్మి, వై.కల్యాణి, ఎస్.వాసు, బాల, ఏసుబాబు, మహిళలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

కంచరపాలెం : కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యాన గొల్ల కంచరపాలెం సచివాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు

మిగతా 2లో..

10, 11 తేదీల్లో అంగన్‌వాడీల 36 గంటల ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : రాష్ట్ర వ్యాప్తంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఈ నెల 10, 11 తేదీల్లో జరుగుతున్న 36 గంటల ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్లపు తులసి మాట్లాడుతూ, అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే అధిక వేతనాలు చెల్లిస్తానని ఎన్నికలకు ముందు జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, కానీ నేటికీ నెరవేర్చలేదని తెలిపారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో కోత విధిస్తుందన్నారు. దేశంలో మాతా శిశు మరణాలను తగ్గించేందుకు అంగన్‌వాడీలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కృషిచేస్తున్నారని, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నారని, అటువంటి వారికి చట్టపరమైన హక్కులు లేకపోవడం అన్యాయం అన్నారు. 60 సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన తర్వాత గ్రాట్యూటీ తదితరాలు లేకుండా ఖాళీ చేతులతో ఇంటికి వెళ్లిపోవలసిన పరిస్థితి ఉందన్నారు. అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్యాడ్యుటీ కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చినా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పిఎఫ్, ఇఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర కనీస హక్కుల కోసం పోరాడాల్సి వస్తుందన్నారు. అంగన్‌వాడీలకు జీతాలు పెంచాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు పెంచాలని, సంబంధం లేని యాప్‌లను రద్దుచేయాలని, పని భారం తగ్గించాలని, గ్రాడ్యుటీని అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 10, 11 తేదీల్లో 36 గంటల పాటు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు, అంగన్‌డి యూనియన్ నాయకులు శోభారాణి, వెంకటలక్ష్మి, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

విచారణలో జాప్యం

చెప్పిన పద్ధతి అనుకరించడం తప్ప ఏదైనా ప్రమాదం జరిగితే వాటిని నియంత్రించడమెలా అన్నది తెలియక ప్రమాదాల బారినపడుతున్నారు. ఏ సందర్భంలో ఏ కెమికల్ ఎంత పరిమాణంలో వాడాలన్న ప్రాథమిక అవగాహనలేని కార్మికులతో యాజమాన్యం పనిచేయించుకుంటోంది. సాహితీ ఫార్మాలో కూడా చనిపోయిన నలుగురు కార్మికులు నైపుణ్యంలేనివారని తెలిసింది. ప్రమాదం జరిగిన కంపెనీల్లో యాజమాన్య తప్పిదాలను దాచిపెట్టేందుకు ప్రమాదానికి మానవ తప్పిదమని పేర్కొనడం తప్ప నైపుణ్యంలేని కార్మికులను యాజమాన్యం పనిలోకి పెట్టడం వల్ల ప్రమాదం జరిగిందన్న వాస్తవాన్ని చెప్పనిరాకరిస్తున్నారు. విచారణలో జాప్యం జరుగుతున్న తీరును పరిశీలిస్తే సాహితీ ఫార్మాలో ప్రమాద కారణాలు, యాజమాన్య తప్పిదాలు, నిర్లక్ష్యం బహిర్గతంచేసేలా లేదు. మంటలు రావడానికి, వ్యాపించడానికి ముందు రసాయన చర్యలకు వినియోగించిన రసాయనాల రికార్డులు కన్పించడంలేదని తెలిసింది. ఇవి పూర్తిగా కాలిపోవడంతో ఏమి జరిగిందనేది చెప్పలేకపోతున్నామని విచారణ బృందంలోని ఒక అధికారి ప్రజాశక్తికి తెలిపారు. ఫార్మాలోని బ్లాక్ వన్‌లో మంటలు వచ్చినట్లు వీడియో ఫుటేజ్‌ల ద్వారా గుర్తించినట్లు తెలిసింది. కార్మికుల విద్యార్హతలు, వారి అనుభవం, సాల్వెంట్ నిల్వకు అనుమతులు, అంతర్గత విద్యుత్ భద్రత, నిర్వహణ, కార్మికుల రక్షణకు తీసుకున్న చర్యలు, అంతర్గత ఫైర్ నియంత్రణ వ్యవస్థ పనితీరు, ప్రమాద హెచ్చరిక వ్యవస్థ పనితీరు, ప్రమాద ప్రదేశం నుంచి బయటపడేందుకు ఉన్న మార్గాలు వంటి వివిధ కోణాల్లో విచారణ చేపడితేగానీ వాస్తవాలు బయటపడే అవకాశంలేదు.

చెత్త పన్ను రద్దు చేసే వరకూ పోరాటం

ఒ.అప్పారావు, ఎం ఈశ్వరరావు మాట్లాడుతూ, టార్గెట్ ప్రకారం చెత్త పన్ను వసూలు చేయలేదని 10 మంది సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేయడం దుర్మార్గం అన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలపై సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ భారం మోపడం తగదన్నారు. ప్రభుత్వ పథకాలకు చెత్త పన్నుకు లింకు పెట్టరాదని, పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.ప్రకాష్, కె.సురేష్ ఆర్.నంద, పి.పూర్ణ, పి.వరలక్ష్మి, జి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో బూత్ లెవల్ అధికారులే కీలకం : కలెక్టర్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భారతదేశ ఎన్నికల నిర్వహణలో బూత్ లెవల్ అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. సిరిపురంలోని వివిఎమ్ఆర్‌డిఎ చిల్డ్రన్ ఎరినాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు, సూపర్ వైజర్లు బూత్ లెవల్ అధికారులకు "స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024" పై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్, డిఆర్‌ఒ శ్రీనివాసమూర్తిలతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఇప్పటి నుంచే శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అక్టోబరు, నవంబరు నెలల్లో ఎస్ఎస్ఆర్ డ్రాఫ్ట్ రిలీజ్ చేయాల్సి ఉంటుందని, వచ్చే సంవత్సరం జనవరిలో ఫైనల్ ఎస్ఎస్ఆర్ ప్రకటించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నామినేషన్లకు 10 రోజుల ముందు వరకు ఓటర్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలకతీతంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఆగస్టు 2, 3 తేదీలలో కేంద్ర ఎన్నికల అధికారులు విశాఖపట్నంలో అన్ని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు.

జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ గతంలో అంగన్‌వాడీ టీచర్లను బూత్ లెవల్ అధికారులుగా వినియోగించేవారని, నేడు సచివాలయ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

'సాహితీ ఫార్మా' మృతులకు పోస్టుమార్టం

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : అచ్యుతాపురం ఎస్ఇజెడ్ సాహితీ ఫార్మా పరిశ్రమలో గత నెల 30న జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సోమవారం మృతి చెందిన కార్మికులు బి.రామేశ్వర్, సమ్మెంగి అప్పారావు మృతదేహాలకు మంగళవారం కెజిహెచ్‌లో పోస్టుమార్టం నిర్వహించి, స్వగ్రామాలకు తరలించారు. తక్షణసాయంగా మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున కంపెనీ యాజమాన్యం అందించింది. ఈ నెల 12వ తేదీలోపు మరో రూ.8 లక్షలు ఇవ్వడానికి, మిగిలిన మొత్తం రూ.25 లక్షలు ఆగస్టు 10వ తేదీ లోపు ఇచ్చేందుకు అంగీకరించారు. ఈ మేరకు పరిశ్రమ యాజమాన్యం కంపెనీ లెటర్ హెడ్ మీద రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము బాధిత కుటుంబ సభ్యులు తరపున బి.ప్రసాద్, కర్రి శంకర్, బి.మహేష్, కంపెనీ యాజమాన్యం తరపున హెచ్.ఆర్ సీతారాం, సూపర్‌వైజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. 1969 / 2022

Between:
State Bank of India RACPC-II ... Plaintiff
And:
Sri Anakam Reddy Ramana ... Defendant

SUMMONS TO DEFENDANT

To:
Sri Anakam Reddy Ramana,
S/o. Sri Ankamreddy Atchaynaidu
D.No. 1-156/11, TF-403,
Venkys Enclave, Susarla Colony,
Butchirajupalem,
Visakhapatnam-530 027

Please take notice that the plaintiff herein filed above suit for Directing the defendants to pay an aggregate sum of Rs.8,69,942/- (Rupees Eight Lakhs Sixty Nine Thousand Nine Hundred and Fourty Two Only) and for costs and othere reliefs, the same is posted for your appearance in the above named court on **11-09-2023 at 10-30 A.M.** in person or through a pleader duly instructed to answer the questions relating to the above proceedings and in default of your appearance on the aforesaid day, the case will be will be determined in your absence
(By Order of the Honourable Court)
Smt. B.ANANTHA LAKSHMI
Advocate,
Visakhapatnam
Dt. 03-07-2023

IN THE HONOURABLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. 1111 / 2022

Between:
State Bank of India RACPC-II ... Plaintiff
And:
Sri Gandreddy S.G.Gyaneswara Rao ... Defendant

SUMMONS TO DEFENDANT

To:
1.Sri Gandreddy S.G.Gyaneswara Rao, S/o. Sri Gandreddy
Narasinga Rao, D.No. 108-D,
Sector-11, Ukkunagaram,
Pedagantyada,
Visakhapatnam-530 032

Please take notice that the plaintiff herein filed above suit for Directing the defendants to pay an aggregate sum of Rs.2,14,176.00 (Rupees Two Lakhs Fourteen Thousand One Hundred and Seventy Six Only) and for costs and othere reliefs, the same is posted for your appearance in the above named court on **11-07-2023 at 10-30 A.M.** in person or through a pleader duly instructed to answer the questions relating to the above proceedings and in default of your appearance on the aforesaid day, the case will be will be determined in your absence
(By Order of the Honourable Court)
Smt. B.ANANTHA LAKSHMI
Advocate,
Visakhapatnam
Dt. 03-07-2023

IN THE HONOURABLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. 1411 / 2022

Between:
State Bank of India RACPC-II ... Plaintiff
And:
Sri Kaki Satish Appala Raju ... Defendant

SUMMONS TO DEFENDANT

To:
1.Sri Kaki Satish Appala Raju,
S/o. Sri K.Tata Rao,
D.No. 20-24-32/1,
Seethanagaram,
Pedagantyada,
Visakhapatnam-530 013

Please take notice that the plaintiff herein filed above suit for Directing the defendants to pay an aggregate sum of Rs.1,31,951/- (Rupees One Lakh Thirty one Thousand Nine Hundred and Fifty One Only) and for costs and othere reliefs, the same is posted for your appearance in the above named court on **18-07-2023 at 10-30 A.M.** in person or through a pleader duly instructed to answer the questions relating to the above proceedings and in default of your appearance on the aforesaid day, the case will be will be determined in your absence
(By Order of the Honourable Court)
Smt. B.ANANTHA LAKSHMI
Advocate,
Visakhapatnam
Dt. 03-07-2023

IN THE HONOURABLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. 1112 / 2022

Between:
State Bank of India RACPC-II ... Plaintiff
And:
Sri Srimath Tirumala Pallerlamudi Sreedhar Kumar ... Defendant

SUMMONS TO DEFENDANT

To:
Srimath Tirumala Palleriamudi
Sreedhar Kumar,
S/o. Sri S.T.P.V.Satyanarayana
Murthy, D.No. 51-8-55, 1st Floor,
Hindi Masters House, Nakkavani
palem, Visakhapatnam-530 013

Please take notice that the plaintiff herein filed above suit for Directing the defendants to pay an aggregate sum of Rs.3,66,819/- (Rupees Three Lakhs Sixty Six Thousand Eight Hundred and Nineteen Only) and for costs and othere reliefs, the same is posted for your appearance in the above named court on **07-08-2023 at 10-30 A.M.** in person or through a pleader duly instructed to answer the questions relating to the above proceedings and in default of your appearance on the aforesaid day, the case will be will be determined in your absence
(By Order of the Honourable Court)
Smt. B.ANANTHA LAKSHMI
Advocate,
Visakhapatnam
Dt. 03-07-2023

వాల్తేర్ డివిజన్‌లో సానుకూల వృద్ధి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఈ ఆర్థిక సంవత్సరంలో వాల్తేరు డివిజన్ వివిధ రంగాలలో సానుకూల వృద్ధిని సాధిస్తోందని రైల్వే శాఖ సీనియర్ డిసిఎం ఎకె త్రిపాఠి తెలిపారు. ఈ నెల డివిజన్ అత్యధికంగా 5.98 మిలియన్ టన్నుల ఫ్రైట్ లోడింగ్‌ను సాధించిందని పేర్కొన్నారు. ఇది గత ఏడాది జూన్‌లో చేసిన లోడింగ్‌ను అధిగమించిందని తెలిపారు. ఈ కాలంలో రూ.700.20 కోట్ల సరుకు రవాణా ఆదాయం సాధించిందని పేర్కొన్నారు. జూన్ 2023లో అత్యుత్తమ ఐరన్ ఓర్ లోడింగ్ రేటును సాధించిందని తెలిపారు.

IN THE HONOURABLE COURT OF VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A.No. /2023 in I.A.No. 33/2023 in O.S.No.190/2015

Between:
Pattapu Siva Rama Krishna (died) and others . . . Petitioners/Plaintiffs
And:
Ambati Jayamani Elisha and another . . . Respondents / Defendants

I.A.Notice to Proposed 5th Respondent/Defendant

To:
A.Soujanya Elisha,D/o. Elisha Andrews, D.No. 14-1-12/19, 4th Floor, Gokul Complex, Nowraji Road, Visakhapatnam.

ఇందుమూలంగా పైన ఉదహరించిన దావాలో అనగా విశాఖపట్నం నగరం ఏడవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో ఒ.ఎస్.నెం. 190/2015లో వాది అయిన పట్టపు శివరామకృష్ణ మరియు వారి వారసులు ప్రతివాది అయిన మీ అమ్మగారు అనగా అంబటి జయమణి అలీషాగారిపై దావా వేసినారు. మీ అమ్మగారు మరణించినందు వలన మిమ్మున ఈ దావాలో చేర్చమని కోరుతూ వాదులు పై కోర్టులో పిటీషన్ వేసినారు. 5వ ప్రతివాది హాజరు నిమిత్తం అనగా **తేది:21-07-2023న** వాయిదా వేసి వున్నారు. కావున మీరు గానీ మీ తరపున లాయరుగారు గానీ, మీ తరపున ఏజంట్‌గారు గానీ **21-07-2023న ఉ॥ 10-30 గం॥లకు** పై కోర్టు హాజరుకాగలరు. లేని యెడల మీ పరోక్షమున కేసు పరిష్కరించి తీర్పు చెప్పగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

K.S.SURESH KUMAR
Advocate for Plaintiff, Flat No. 303
Sai Sampath Towers, Lawson's Bay Colony,
Visakhapatnam. Cell: 9966248215

IN THE HONOURABLE COURT OF VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A.No. /2023 in I.A.No. 35/2023 in I.A.No. 505/2015 in O.S.No.190/2015

Between:
Pattapu Siva Rama Krishna (died) and others . . . Petitioners/Plaintiffs
And:
Ambati Jayamani Elisha and another . . . Respondents / Defendants

I.A.Notice to Proposed 5th Respondent/Defendant

To:
A.Soujanya Elisha,D/o. Elisha Andrews, D.No. 14-1-12/19, 4th Floor,Gokul Complex, Nowraji Road, Visakhapatnam.

ఇందుమూలంగా పైన ఉదహరించిన దావాలో అనగా విశాఖపట్నం నగరం ఏడవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో ఒ.ఎస్.నెం. 190/2015లో వాది అయిన పట్టపు శివరామకృష్ణ మరియు వారి వారసులు ప్రతివాది అయిన మీ అమ్మగారు అనగా అంబటి జయమణి అలీషాగారి పై దావా వేసినారు. మీ అమ్మగారు మరణించినందు వలన మిమ్మున ఈ దావాలో చేర్చమని కోరుతూ వాదులు పై కోర్టులో పిటీషన్ వేసినారు. 5వ ప్రతివాది హాజరు నిమిత్తం అనగా **తేది:21-07-2023న** వాయిదా వేసి వున్నారు. కావున మీరు గానీ మీ తరపున లాయరుగారు గానీ, మీ తరపున ఏజంట్‌గారు గానీ **21-07-2023న ఉ॥ 10-30 గం॥లకు** పై కోర్టు హాజరుకాగలరు. లేని యెడల మీ పరోక్షమున కేసు పరిష్కరించి తీర్పు చెప్పగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

K.S.SURESH KUMAR
Advocate for Plaintiff, Flat No. 303
Sai Sampath Towers, Lawson's Bay Colony,
Visakhapatnam. Cell: 9966248215

మహారాజశ్రీ 13వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు, గాజువాక
I.A.No.95 / 2022 in O.S.No.3 / 2022

Adivarapu Bhavani . . . . Plaintiff
Vs
Polamarasetty Prasanna . . . Defendants

To:
Polamarasetty Prasanna,
W/o. Joginaidu, Hindu,
aged 35 years, Resident of
House of Palla Chittibabu,
D.No. 8-8-27/3, Opp. Sudha Hotel
Old Gajuwaka,
Visakhapatnam-530026.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీరు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది 20-7-2023 సం॥రం తేది ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావా మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
యస్.వి.ప్రముఖ్
కె.వి.బ్రహ్మం
న్యాయవాదులు, గాజువాక
గాజువాక
సెల్: 9440417522
తే:04-07-2023

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 839/2022 in O.S.No.71/2018

బిట్వీన్:
వేగి రత్నాబాయి వగైరా . . . పిటీషనర్లు
అండ్:
సూరిశెట్టి సత్యవతి ... రెస్పాండెంట్లు
టు:
సూరిశెట్టి సత్యవతి
భర్త లేటు సూర్యరావు, డో.నెం. 22-18, గవరపేట, మధ్యవీధి, కశింకోట గ్రామం కశింకోట మండలం, అనకాపల్లి జిల్లా.

నోటీస్

పై నెంబరు పిటిషనర్లు పేర రెస్పాండెంట్ వ్రాయించి యిచ్చిన రిజిష్ట్రీరీ తనఖా పత్రం తాలూకా బాకీ రాబట్టే నిమిత్తం వేసిన పై దావా తేది:5-1-2021దిని ప్రిలిమినరీ డిక్రీ కాబడినది. సదరు డిక్రీని బట్టి ఫైనల్ డిక్రీ జారీ చేయింపించకోరి వేసిన పై పిటిషనులో మీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల **తేది:24-7-2023దిని పగలు 10-30 గంటలకు** పై కోర్టులో హాజరైమనవి చేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

యస్.డి.జగన్నాధరాజు
వై.సాయిరామ్, వై.నూకరాము
అడ్వకేట్స్, అనకాపల్లి.

రైతు బజార్‌లో రాయితీపై టమోటాలు



మర్రిపాలెం రైతుబజారులో టమోటా విక్రయాలు

ప్రజాశక్తి -కరాస: టమోటా ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు రాయితీపై అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈమేరకు 52వ వార్డు మర్రిపాలెం రైతుబజార్‌లో ప్రత్యేక టమోటా విక్రయ కౌంటర్లను ఏర్పాటు చేశారు జిల్లా వ్యవసాయ, వాణిజ్య మార్కెటింగ్ అధికారి షేక్ యాసిన్ పర్యవేక్షణలో కౌంటర్లను ప్రారంభించారు. మంగళవారం రైతుబజార్‌కు 15 క్వింటాళ్ల టమోటాలు రాగా, మూడు కౌంటర్లలో పెట్టి, ఒక్కో వినియోగదారునికి కిలో చొప్పున కిలో రూ. 50లకే రాయితీపై విక్రయించే చర్యలు చేపట్టారు.

పోలీసు సేవలకు సత్కారం

ప్రజాశక్తి -ములగాడ: కరోనా సమయంలోనూ, ప్రస్తుతం నిరంతరం పోలీసులు చేస్తున్న సేవలకు గుర్తింపుగా పలువురు పోలీసులను బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో సత్కరించారు. 40వ వార్డు పరిధి మల్కాపురం పోలీస్ స్టేషన్లో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఎస్ఐ దేవుడమ్మ, పోలీస్ సిబ్బందికి సన్మానించారు. ఈ సందర్భంగా మల్కాపురం ఎస్ఐ దేవుడమ్మ పోలీసుల సేవలు గుర్తించి సత్కరించడం అభినందనీయమన్నారు, కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ శ్రీహరిపురం బ్రాంచ్ సిస్టర్స్ సింధు, అనురాధ, భవానీ, బ్రదర్ చిన్న అప్పారావు పాల్గొన్నారు.

దంతవైద్యులకు గీతంలో వర్క్‌షాప్

ప్రజాశక్తి -మధురవాడ: గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రి ఓరల్ మేక్సియోఫేషియల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో దంత వైద్యులకు మైక్రోవాస్కులర్ పై రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు విభాగం అధిపతి డాక్టర్ ఎన్.వి.వి.సత్యభూషణ్ తెలిపారు. చెన్నైకి చెందిన సవిత దంత వైద్య కళాశాల శస్త్ర చికిత్స విభాగం నిపుణులు డాక్టర్ సెంథిల్ మురుగన్, డాక్టర్ కార్తీరవన్‌లు రిసోర్సు పర్సన్‌లుగా వ్యవహరించి, ముఖానికి జరిగే శస్త్ర చికిత్స విధానాలను వివరించారని తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి ఆపరేషన్ థియేటర్‌లో మంగళవారం దంత వైద్యులకు కింది దవడ శస్త్ర చికిత్స, కాలిఎముకను ఆధారంగా శస్త్ర చికిత్స జరిపే విధానాలను నిపుణులు ప్రత్యక్షంగా చేసి చూపించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్నవారికి గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సీతారామరాజు సర్టిఫికెట్‌లను అందజేశారు.

'ఉక్కు'యాజమాన్య వైఖరి మారాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్ కార్మికుల నూతన వేతనాల అమలుపై యాజమాన్య వైఖరి మారాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉక్కునగరం యూనియన్ కార్యాలయంలో స్టీల్ సిఐటియు వర్కింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ కార్మికులు నూతన వేతనాలు అమలుకు 14 మాసాలుగా ఎదురుచూస్తున్నారన్నారు. గత వేతన ఒప్పందాలన్నీ సెయిల్‌లో అమలైతేకొన్ని మార్పులతో ఎటువంటి జాప్యం లేకుండా ఇక్కడ కూడా అమలు చేయమని కోరారు. కానీ దీనికి భిన్నంగా యాజమాన్యం వ్యవహరిస్తూ, కార్మికులను మనోవేదనకు గురిచేస్తోందన్నారు.. ఈ పరిణామాలు కొనసాగితే కార్మికుల్లో అసంతృప్తి మరింత పెరిగి, స్టీల్ ప్లాంట్ ఉత్పత్తిపై ప్రభావం పడుతుందని ఆవేదన వెలిబుచ్చారు. పరిస్థితులను చక్కదిద్దవలసిన బాధ్యత యాజమాన్యంపై ఉందనిగుర్తు చేశారు. యాజమాన్యం మొండిగా ప్రభుత్వ ఆదేశాలనే అమలు చేస్తామని మీనమేషాలు లెక్క పెడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని హెచ్చరించారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో స్టీల్ ఉత్పత్తులపై యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరి కర్మాగారం



మాట్లాడుతున్న రామస్వామి

మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతోందని విమర్శించారు. ఈ పరిస్థితులను చక్కదిద్దకుండా, కర్మాగార భవిష్యత్తును అంధకారంలోకి నెట్టాలన్న ప్రభుత్వ ఆలోచన కార్యరూపంలో పెడుతోందన్నారు. వీటి పరిణామాలను కార్మికులకు వివరించి, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, కార్మికుల ప్రయోజనాలకు .పెద్ద ఎత్తున ప్రభుత్వం, యాజమాన్యాలపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ అధ్యక్షత వహించిన సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు, టి వి కె రాజు, కె గంగాధర్, యు వెంకటేశ్వర్లు, పుల్లారావు, మరిడయ్య వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణం

చోద్యం చూస్తున్న రెవెన్యూ యంత్రాంగం



ప్రభుత్వ స్థలంలో సాగుతున్న నిర్మాణం

ప్రజాశక్తి -గాజువాక : సచివాలయం వ్యవస్థ వచ్చినప్పటికీ ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతోంది. జివిఎంసి 67వ వార్డు శంకర్‌నగర్ సర్వేనెంబర్ 18లో సుమారు 700 గజాల స్థలం కబ్జా గురవుతున్న గాజువాక రెవెన్యూ అధికారులు పట్టడం లేదు. ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.కణితి సర్వే నెంబరు 37తో దొంగ డాక్యుమెంట్ సృష్టించి, రిజిస్ట్రేషన్ చేశాక ఇంటినిర్మాణానికి జివిఎంసికి దరఖాస్తు చేసుకుని ప్లాన్ అనుమతితో నిర్మాణం చేపడుతున్నారన్నారు. గతంలో అదే స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం ఆ స్థలానికి కోట్లల్లో ధర పలకడంతో, కబ్జాదారులు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి రాత్రికిరాత్రే నిర్మాణం చేపడుతున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ విషయంపై స్థానికంగా ఉంటున్న అనుపమ యాదవ్ జిల్లా కలెక్టరుకు, గాజువాక తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.. దీనిపై గాజువాక తహశీల్దార్ పాల్ కిరణ్ వివరణ కోరగా, తమ సిబ్బందిని పంపించి దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -ఆరిలోవ : విమ్స్ సబ్‌స్టేషన్, రెవెన్యూ కాలనీ 11 కెవి ఫీడర్ నిర్వహణ, విద్యుత్‌లైన్ల మరమ్మత్తుల్లో భాగంగా విశాలాక్షినగర్, రెవెన్యూ కాలనీ, కోఆపరేటివ్ బ్యాంక్, నాటు కోళ్ళ రోడ్డు, షిర్డీ సాయి వెటర్నరీ కాలనీ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుం దని ఎపిఇపిడిసిఎల్ ఎఇఇ పి.శ్రీనివాసరావుతెలిపారు.

కాలువల ఆక్రమణలతో మురుగు కష్టాలు

- చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తోన్న రోడ్లు
- అవస్థలు పడుతున్న ప్రజలు.. పట్టించుకోని జివిఎంసి

ప్రజాశక్తి - పిఎం పాలెం: ఆక్రమణలు తొలగించకుండా డ్రైనేజీలను నిర్మించడం వల్ల ఇసుమంతైనా ప్రయోజనముండదని కొమ్మాది దరి జిసిసి లేఅవుట్‌లోని పరిస్థితులు స్పష్టమౌతున్నాయి. చిన్నపాటి వర్షానికే వర్షపునీరుతోపాటు మురుగునీరు రోడ్లపైకి చెరువులను తలపిస్తున్నాయి.ప్రజలు, వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మురుగు సమస్య పరిష్కారానికి కాలువలు నిర్మిస్తున్నా, వాటిపై ఉన్న ఆక్రమణల తొలగింపులో అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీనత ఇక్కడ నివాసముంటున్న వందలాది కుటుంబాలకు అవస్థలు పాల్జేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే....

జివిఎంసి, ఆరవవార్డుకొమ్మాది సమీపంలో జిసిసి లేఅవుట్‌లో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఇక్కడున్న డ్రైనేజీల ఆక్రమణలే ఈ దుస్థితికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురుగు కాలువల్లోని పూడికలు తొలగించేందుకు కూడా ఆస్కారం లేనంతగా కాలువలపై నిర్మాణాలు చేపట్టినా జివిఎంసి యంత్రాంగం పట్టించుకున్న పాపాన పోలేదు. కొమ్మాది మాస్టర్‌ప్లాన్ రోడ్డు సమీపంలో కాలువల నిర్మాణ సమయంలోనూ అక్కడున్న డ్రైనేజీలపై ఆక్రమణలను తొలగించకుండానే పనులు చేపట్టారు. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా, వర్షపునీరుతోపాటు డ్రైనేజీలోని మురుగు సైతం రోడ్డుపైకి చేరి వాహనదారులు, పాదచారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. చెరువులను తలపించేలా రోడ్లపై చేరిన దుర్గంధపు మురుగునీటిలోనే రాకపోకలకు స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు.

ఇదిలా ఉంటే కొమ్మాది మాస్టర్ ప్లాన్‌రోడ్డులో పైపులైన్ కుంగిపోవడంతో జివిఎంసి తాగునీటి పైపులైన్‌లో



చిన్నపాటి వర్షానికే రోడ్డుపై భారీగా చేరిన మురుగునీరు



డ్రైనేజీలను ఆక్రమించి కట్టిన దుకాణాలు,జనావాసాలు

మురుగునీరు కలిసి ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ఈ సమస్య పరిష్కారానికి రూ.8.60లక్షలతో కల్వర్టును నిర్మించారు. ఇక్కడ కూడా 30 మీటర్ల కల్వర్టును అనుకొని ఉన్న కాలువపై ఆక్రమణలుగా ఉన్న దుకాణాలను తొలగించకుండా నిర్మాణం చేపట్టడం వల్ల మురుగునీరు ముందుకుసాగే పరిస్థితి లేదని అప్పట్లో స్థానికులు ఆవేదన వ్యక్తం చేసినా జివిఎంసి యంత్రాంగం తమకేమీ పట్టనట్లు నిర్లక్ష్యం పనులు పూర్తి చేయడం వల్ల చివరకు ప్రజలే ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా సంబంధిత జివిఎంసి యంత్రాంగం స్పందించి, కొమ్మాది దరి జిసిసి లేఅవుట్‌లో మురుగుకాలువలపై ఆక్రమణలను తొలగించడంతోపాటు డ్రైనేజీల్లోని పూడికలను రెగ్యులర్‌గా తొలగించడం ద్వారా మురుగునీరు సాఫీగా సాగే చర్యలు చేపట్టాలని, తద్వారా వర్షం కురిసినప్పుడల్లా రోడ్డుపై నీరు చేరడంతో పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళాభివృద్ధికి బ్యాంకు రుణాలు

ప్రజాశక్తి -ఆనందపురం :మహిళాభ్యున్నతికి యూనియన్ బ్యాంకు అనేక రుణాలు, పథకాలను అమలు చేస్తోందనివిశాఖపట్నం యూనియన్ బ్యాంక్ ఎజిఎం సుధాకర్ అన్నారు. ఆనందపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఉమాపతి ఆధ్వర్యంలో. మంగళవారం లోడగలవాని పాలెం పంచాయతీ, నెల్లేర్ గ్రామంలో యూనియన్ బ్యాంక్ ప్రవేశపెట్టిన అనేక పథకాలపై మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎజిఎం సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయదారులకు, మహిళలకు యూనియన్ బ్యాంక్ కృషికెసాద్ మహిళా వికాస్, కృషి బంగారు రుణాలు, వ్యవసాయ మార్టిగేజ్ లోన్స్ ఇలా అనేక రకాల రుణాలను తక్కువ వడ్డీకే మహిళలకు అందిస్తోందని, వాటిని సద్వినియోగపరుచుకోవాలన్నారు.

రైతులకు బ్యాంకు రుణాల పంపిణీ

ప్రజాశక్తి-పద్మనాభం : బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి రాంబాబు రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మద్ది గ్రామంలోని కల్యాణ మండపంలో యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో రుణాల పంపిణీలో పాల్గొన్నారు. ఈసందర్భంగామాట్లాడుతూ, రైతులకు పాడి, పంటలపై రుణాలను ఇచ్చేందుకు యూనియన్ బ్యాంకు సంసిద్ధంగా ఉందని, అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు అధికారులు కుమారి, మానస రాణి, బ్రాంచి అసిస్టెంటు మేనేజర్ అశోక్‌బాబు పాల్గొన్నారు.

వంగవీటి రంగాకు ఘననివాళి

ప్రజాశక్తి -గాజువాక : శ్రీకృష్ణదేవరాయ గాజువాక కాపు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో గాజువాకలో వంగవీటి రంగా జయంతిని నిర్వహించారు. సంఘం అధ్యక్షులు జెర్రిపోతుల ముత్యాలు రంగా చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బడుగు బలహీనవర్గాలకు ఆశాజ్యోతిగా రంగా వెలిగారని, పేదల హక్కుల సాధనకు అనేక పోరాటాలు చేశారన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి తలారి వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కరణం బాబూరావు పాల్గొన్నారు.

రికార్డ్ స్థాయిలో హుండీ ఆదాయం

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను 14 రోజులకుగాను మంగళవారం ఇఒ విత్రినాధరావు పర్యవేక్షణలో తెరిచి లెక్కించారు. రికార్డు స్థాయిలో రూ2,05,72,705 నగదు 100.500 గ్రాముల బంగారం, 13.500కేజీల వెండితో పాటు వివిధ దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు లభించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు ఈ లెక్కింపు కార్యక్రమంలో సహాయ కార్య నిర్వహణ అధికారి భ్రమరాంబ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది స్వచ్ఛంద సేవా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గాయపడిన విద్యార్థులకు పరామర్శ

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడ చంద్రంపాలెం వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను భీమిలి నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ పరామర్శించారు. తక్షణమే హైస్కూల్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జనసేన మహిళా నాయకురాలు పోతిన అనురాధ, జనసేన నాయకులు ఈఎన్ఎస్ చంద్రరావు, ఎస్ శ్రీనివాస్, కష్ణయ్య పాల్గొన్నారు.

40 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి -తగరపువలస :భీమిలి మండలం, సింగన ఒద పంచాయతీ కృష్ణంరాజు పేట ఎంపియుపి పాఠశాల వద్ద మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 40 మంది రోగులకు వైద్యులు, సిబ్బంది నేత్ర వైద్య పరీక్షలు చేశారు. ఇందులో శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించిన ఐదుగురిని విశాఖ ఐ హాస్పిటల్‌కు తరలించారు. విశాఖ సత్యసాయి సంస్థలు, జిల్లా, జోన్, చిట్టివలస సత్య సాయి సమితి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో విశాఖ ఐ హాస్పిటల్ క్యాంప్ కోఆర్డినేటర్ పి శివ, సాయికృష్ణ వైద్యులు, సిబ్బంది సేవలు అందించారు జెడ్‌పిటిసి గాడు వెంకటప్పుడు, సర్పంచ్ గాడు వెంకటనారాయణ, జోనల్ కో ఆర్డినేటర్ ఎంవి సత్యసాయి కుమార్, చిట్టివలస సత్య సాయి సమితి కన్వీనర్ జి సత్యనారాయణ పాల్గొన్నారు

ఉక్కు గనుల లీజు పునరుద్ధరించాలి



మంత్రి అమర్‌కు వినతిపత్రం ఇస్తున్న గంగారావు, సిపిఎం నేతలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : రాష్ట్రంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన గనుల లీజులు పునరుద్ధరించి, గడువులు పెంచేందుకు కృషి చేయాలని 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు కోరారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖమంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలోని గర్భం మైన్స్ ద్వారా మాంగనీసు, సరిపల్లి ఇసుక రీచ్ నుంచి ఇసుకను ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. గడువు ముగిసిన తర్వాత ఈ లీజులపై గడువు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం అనుసరిస్తున్న విధానానికి రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం ద్వారా వ్యతిరేకించిందని, కానీ నేడు అదే రాష్ట్ర ప్రభుత్వమే ఈ విధంగా చర్యలు తీసుకోవడం అత్యంత బాధాకరమని వివరించారు. ఈ విషయంపై దృష్టి సారించి పరిశ్రమను ఆదుకోవాలని కోరారు.

మంత్రి అమర్‌నాథ్ స్పందించి, మాట్లాడుతూ విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్టీల్ సిపిఎం నాయకులు పి శ్రీనివాసరాజు, వైటి దాస్, యు రామస్వామి, చిరంజీవి, మరిడయ్య పాల్గొన్నారు

పలు గ్రామాల్లో జగనన్న సురక్ష

ప్రజాశక్తి-పద్మనాభం: మండలంలోని పద్మనాభం, కృష్ణాపురం గ్రామాల్లో మంగళవారం జగన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని, దరఖాస్తు చేసుకున్న వారికి పలు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

డిసిఆర్ సేవా రథం ప్రారంభం



సేవా రథాన్ని ప్రారంభిస్తున్న ఐజి రంగారావు

ప్రజాశక్తి -భీమునిపట్నం : తగరపువలసకు చెందిన దుర్గాశేఖర్ తన సొంత నిధులు రూ.8 లక్షలతో సమకూర్చిన డిసిఆర్ సేవా రథాన్ని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎల్‌కెవి రంగారావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వివిధ రూపాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని కొనియాడారు. సేవా రథం దాత దుర్గాశేఖర్ మాట్లాడుతూ, తల్లిదండ్రుల స్ఫూర్తి, కుటుంబ సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. స్థానిక నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, సేవా రథాన్ని అందజేసిన శేఖర్‌ను అభినందించారు. నీడీ వెల్ఫేర్ అసోసియేషన్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ ఫంక్షన్లలో మిగిలిన ఆహారాన్ని నిరుపేదలకు అందించేందుకు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తరలించేందుకు డిసిఆర్ సేవా రథాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దుర్గశేఖర్‌ను దుశ్శాలువా, ప్రశంసాపత్రంతో సత్కరించారు. స్థానిక సన్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ ఎన్ఎల్‌రావు, రాజేటి బసవ కృష్ణమూర్తి, డాక్టర్ ఆదిత్య, కాళ్ళ సన్నీ, ఎం సూర్య శ్రీనివాస్, ఎ కిషోర్, కాకర సురేష్‌కుమార్, వి సతీష్, డి శివ, అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ఎన్‌సిసి కాడెట్స్ ఐజి రంగారావుకు స్వాగతం పలికారు.

నిర్వాసిత కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

అదానీ గంగవరం పోర్టు యాజమాన్య వైఖరిపై నిరవధిక నిరసన దీక్షల్లో నేతలు





గంగవరం పోర్టు నిర్వాసితుల నిరసన దీక్షలో మాట్లాడుతున్న సిపిఎం కార్పొరేటర్ గంగారావు, ఎమ్మెల్యే నాగిరెడ్డి

ప్రజాశక్తి -గాజువాక : ఆదానీ గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికుల పట్ల యాజమాన్య వైఖరికి నిరసనగా పెదగంట్యాడ గాంధీజంక్షన్ వద్ద మంగళవారం కార్మికులు చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలను స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు ఈసందర్భంగా మాట్లాడుతూ, కార్మికుల వేతన పెంపుపై యాజమాన్యం మొండివైఖరి అవలంభించడం సరికాదన్నారు. ఈ ఏడాది ఇంక్రిమెంటు వేసేసామని, 2024లోనే వేతనాలను పెంచుతామని యాజమాన్యం దాటవేత ధోరణిలో చెప్పడం దుర్మార్గమన్నారు. దీనిపై వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, ఐటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ దృష్టికి, వారి ద్వారా సిఎం జగన్‌కు విన్నవించామన్నారు. గంగవరం పోర్టు యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, సమస్యను పరిష్కరించాలని కోరినట్లు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నిర్వాసిత కార్మికుల పట్ల గంగవరం పోర్టు యాజమాన్యం వైఖరి మారాలన్నారు. 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ గతేడాది రూ.500 కోట్లకుపైగా నికర లాభాలు ఆర్జించిన గంగవరం పోర్టు యాజమాన్యం, కార్మికుల వేతనాల పట్ల మొండివైఖరి వీడాలన్నారు. సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించకుంటే, గంగవరం పోర్టును స్తంభింపజేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య. కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, నరసింహ పాత్రుడు, గంధం శ్రీనివాసరావు వైసిపి గాజువాక నియోజకవర్గం ఇన్‌ఛార్జి దేవన్‌రెడ్డి, జనసేన నేత తాతారావు, స్టీల్ ప్లాంట్ గుర్తింపు యూనియన్ నేత ఆదినారాయణ, కసిరెడ్డి సత్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్, ఐఎన్‌టియుసి నేత కొవిరి అవతారం పాల్గొని, కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ కొవిరి అప్పలరాజు అధ్యక్షత వహించిన నిరసన దీక్షల్లో నొలి తాతారావు, వాసుపిల్లి, గంటిపిల్లి అమ్మోరు, మాదా అప్పారావు పేర్ల నూకరాజు, నొల్లి స్వామి, కదిరి సత్యానందం, గంటిపిల్లి లక్ష్మయ్య

భవన కార్మికుల భద్రతకు చర్యలు చేపట్టాలి



సిఐటియు ఆధ్వర్యాన ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి -మధురవాడ : భవన నిర్మాణ రంగంలో రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతూ, కార్మికులకు రక్షణ లేకుండా పోతూ, పలువురు మృత్యువాత పడుతున్నారని సిఐటియు మధురవాడ జోన్ కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం జివిఎంసి ఐదో వార్డు కొమ్మాది కూడలిలో సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యాన నిరసన చేపట్టారు.ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మధురవాడ జోన్ ప్రధాన కార్యదర్శి పి.రాజుకుమార్ మాట్లాడుతూ భవనల నిర్మాణానికి ప్లాన్ మంజూరు చేసే మున్సిపల్ ప్లానింగ్ విభాగం గానీ, భద్రతా పర్యవేక్షించాల్సిన కార్మిక శాఖ గానీ కార్మిక మరణాలపై స్పందించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇది సామాన్య ప్రజలు, కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రమాదాలు జరిగి కార్మికులు మరణించడం, క్షతగాత్రులై వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నా యాజమాన్యం, అధికారులు స్పందించకపోవడం, బాధిత కుటుంబాలకు న్యాయం చేయకపోవడం అన్యాయమన్నారు..ఆదివారం బక్కన్నపాలెంలో తాపీ మేస్త్రి జోగి దశరథ్ ప్రమాదవశాత్తు మరణించగా, సిఐటియు ఆందోళనతో సంబంధిత భవన యజమానికి రూ.7.50లక్షల పరిహారం చెల్లించేందుకు అంగీకరించాడన్నారు. కార్యక్రమంలో సిఐటియు జోన్ ఉపాధ్యక్షులు డి.అప్పలరాజు, భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యదర్శి పి.రాజశేఖర్, పి.ప్రసాద్, ఆర్ తాతారావు, నాగేశ్వరరావు, ఎం కంచయ్య, ఎ.లావణ్య పాల్గొన్నారు.

గడపగడప పనులకు నిధులు సిద్ధం

- జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున

ప్రజాశక్తి-పద్మనాభం : గడపగడపకూ మన ప్రభుత్వంలో వచ్చిన వినతుల మేరకు మంజూరైన పనులకు నిధులు సిద్ధంగా ఉన్నాయని, పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. మంగళవారం పాండ్రంగిలో అల్లూరి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోస్తనీనదిపై వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి కోరగా, సిఎం జగన్ ప్రత్యేక దృష్టితో ఈ వంతెన నిర్మాణానికి రూ.14కోట్లుగా న్న అంచనా ప్రతిపాదనలను రూ.16కోట్లకు పెంచారన్నారు. గ్రామంలో డ్రైనేజీ దుస్థితిపై స్థానిక సర్పంచ్ కలెక్టర్ దృష్టికితేగా, రూ.50లక్షల అంచనాతో నెలరోజుల్లో పనులు చేపట్టి పూర్తి చేయిస్తానని భరోసానిచ్చారు. పాండ్రంగిని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముత్తంశెట్టి మంత్రిగా ఉన్న హయాంలో రూ.రెండు కోట్లు మంజూరు చేశారని, ఆ నిధులు సరిపోక పనులన్నీ మధ్యలోనే నిలిచిపోయాయని స్థానికులు విన్నవించి, వాటిని పూర్తి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిచి చర్యలు చేపట్టాలని కోరారు. రూపాకుల రవికుమార్ తమ భూమిని ఆక్రమించారని బర్లపేటకు చెందిన కొంతమంది రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందించి తగు చర్యలకు తహశీల్దార్ తోట శ్రీవల్లికి ఆదేశించారు. ఎంపిడిఒ విజయకుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జాపై విచారణ చేపట్టండి



మాట్లాడుతున్న సిపిఎం నేత జగన్

ప్రజాశక్తి- పెందుర్తి : సర్వేనెంబర్ 123/4, 5 భూమిని కార్పొరేటర్ కబ్జా చేస్తున్నాడని సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు జగన్ విమర్శించారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సర్వే నంబర్123/4,5లో భూమిని 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యే సహకారంతో కబ్జాకు పాల్పడి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేసి అక్కడ ఆక్రమణలను ఆపామన్నారు. పేదలకు ఇళ్లస్థలాలుగా పంచాల్సిన స్థలంలో కార్పొరేటర్ పాగా వేయడంపై కలెక్టర్ సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి బి. రమణి మాట్లాడుతూ కోట్లు విలువైన స్థలంలో గతంలోనూ ఆక్రమణలకు పూనుకుంటే పోరాటం చేసి అడ్డుకున్నామన్నారు. సర్వే నెంబర్ 163లో స్థలంపైనా పదేళ్ల క్రితం పోరాటం చేసి జైలుకు వెళ్లామని, అప్పట్లో చాలమందికి పట్టాలు ఇచ్చారన్నారు. నివాసమున్నచోటే వారికి పట్టాలు ఇవ్వాలని,దీనిపై త్వరలోనే ఎమ్మెల్యేలను కలిసి విషయాన్ని వివరిస్తామన్నారు. సిఐటియు నాయకులు అప్పలనాయుడు, శంకరరావు ఐద్వా నేత రజిని పాల్గొన్నారు

కనులపండుగగా కుంచమాంబ పండగ



పండుగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మాధవసమాజం ప్రతినిధులు

ప్రజాశక్తి -మాధవధార: శ్రీ మాధవ యువజన సమాజం ఆధ్వర్యంలో. మాధవధార కుంచమాంబ పండుగ మంగళవారం కనులపండుగగా జరిగింది. మాధవధార శతకం పట్టు వద్ద. తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా. అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు. శ్రీ మాధవ యువజన సమాజం. కన్వీనర్ సనపల రామ్‌గోపాల్‌రావు, సహాయ కన్వీనర్. పప్పల రామచంద్రరావు తెలిపారు. .పూర్వీకులు నుంచి ఏటా ఆనవాయితీగా మాధవదారలో అత్యంత ప్రతిష్టాత్మకంగా. కుంచమాంబ పండగను. మాధవ యువజన సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మాధవధార గ్రామ ప్రజలు. సనపల కీర్తి, 50వ వార్డుార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, 51వ వార్డు కార్పొరేటర్ ఆర్ వెంకటరమణ, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు. పప్పల రామ్మోహనరావు, ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కేకే రాజు, ఆంధ్ర ప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు. కంచరాన సూర్యనారాయణ, వైసిపి మహిళానాయకురాలు.పేడాడ రమణి కుమారి, కాంగ్రెస్ ఒబిసి సెల్ రాష్ట్ర నాయకులు మూల వెంకటరావు, కళా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్. పైడి వెంకటరమణమూర్తి పాల్గొన్నారు.

కళింగయూత్ ఆధ్వర్యాన ప్రసాద వితరణ

మాధవధార : మాధవధార కుంచమాంబ పండుగ సందర్భంగా మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో. శతకంపట్టు వద్ద. భక్తులకు ఉచితంగా ప్రసాద వితరణ చేపట్టారు. 50వ వార్డు కార్పొరేటర్ వావిల్లపల్లి ప్రసాద్ ప్రసాద వితరణను ప్రారంభించి,కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చైల్డ్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గోండు సీతారాం, 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, శ్రీ మాధవ యువజన సమాజం మాజీ అధ్యక్షులు కూన వెంకటరావు, మాధవధార కళింగ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి. నంబాల ఈశ్వరరావు, కార్యదర్శి సనపల శ్రీకాంత్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రసాద వితరణ ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్

గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తాం

రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి-అనకాపల్లి

గ్రామాలలో సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మండలంలోని బవులవాడ పంచాయతీ దర్జీనగర్ గ్రామంలో మంగళవారం ఎంపీపీ గొర్లి సూరిబాబు నేతృత్వంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు, ముఖ్యంగా పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా? అని ఆరా తీశారు. మురుగునీటి వ్యవస్థ సక్రమంగా లేదని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకరాగా, వెంటనే ఆయన కాలువల నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. అనంతరం దర్జీనగర్‌లో రూ.19 లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్లను, బవులవాడలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ కాలువలు, రోడ్లను, రూ.10లక్షలతో నిర్మించిన ఇంటింటి కుళాయిలకు అవసరమైన పైప్‌లైన్లను, రావుగోపాలరావు కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. పార్టీ కార్యకర్త నక్కిన సోమేశ్వరరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని మంత్రి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మజ్జి లక్ష్మి, వైసిపి గ్రామ అధ్యక్షులు మజ్జి వెంకట అప్పారావు, ఎంపిటిసి సభ్యుడు దాడి కుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సిసి డ్రైనేజీలను ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు 'సంస్కృతి' విద్యార్థి

ప్రజాశక్తి-పరవాడ



మణికంఠన్ హరిన్

జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు స్థానిక సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో 11వ తరగతి చదువుతున్న నటరాజన్ మణికంఠన్ హరిన్ అర్హత సాధించారు. విజయవాడ లయోల కాలేజీలో జూన్ నెల 9 నుండి 11 వరకు జరిగిన 5వ జూనియర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛాంపియన్ షిప్‌లో నటరాజన్ మణికంఠన్ హరిన్ 80 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి ఈ నెల 8 నుండి 14వ తేదీ వరకు అరుణచల్ ప్రదేశ్ (ఇటానగర్)లో జరుగు జాతీయ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.సీతలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా బాక్సర్ మణికంఠకు అభినందనలు తెలుపుటకు ఏర్పాటు సభలో పాఠశాల చైర్మన్ పి.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు పిల్లలు ఏ పనిని ఇష్టపడతారో ఆ పని లేదా ఆటలో ఇతరుల కంట బాగా చేయగల్గుతూ అభిరుచిగా మార్చుకొంటే అది కూడ వృత్తిగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఈఓ కె.నిశంత్, కోఆర్డినేటర్ రామలక్ష్మి, స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధుబాబు, కోచ్‌లు మనీష్, రమ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



కోర్టు సముదాయం ముందు ధర్నా చేస్తున్న న్యాయవాదులు

సమస్యలపై న్యాయవాదుల ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) పిలుపులో భాగంగా అనకాపల్లి యూనిట్ ఆధ్వర్యంలో న్యాయస్థానముల భవన సముదాయం వద్ద అపరిష్కృతంగా వున్న న్యాయవాదుల డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల మాధవరావు, పిళ్లా హరశ్రీనివాసరావు, పి.అప్పలనరసింహం (బాబు), కార్యదర్శి అడపా సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిలక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ అనకాపల్లిలో అద్దె బిల్డింగ్ కాకుండా ప్రభుత్వం నూతన కోర్టు భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి గూండాల పాశవిక దాడుల నుండి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కోరారు. న్యాయవాదులు మరణిస్తే చెల్లించే డెత్ ఫండ్‌ను రూ.8 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచాలని, న్యాయవాదుల సంక్షేమం కోసం తక్షణమే రూ.100 కోట్లు విడుదల చేయాలని, లా నేస్తం నిధుల్ని సక్రమంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నూకరాజు, సురేష్, రెడ్డి నాయుడు, ఆడారి శరత్, జి. రేణుకాదేవి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వర్షం

ప్రజాశక్తి బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వర్షం కురిసింది. ఉదయం నుండి తీవ్రంగా ఎండకాసింది. మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వర్షం ఉపయోగకరంగా ఉంటుందని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరి నార్లు వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని రైతులు తెలిపారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - కశింకోట : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆసరా ఫౌండేషన్, మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధ్వర్యంలో కశింకోటలో మంగళవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. శ్రీసూర్య అభయాంజనేయ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 125 మంది రక్తదానం చేసి అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులర్పించారు.



రక్తదానం చేస్తున్న యువకులు

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-రాంబిల్లి



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దేముడునాయుడు

ఆశా కార్యకర్తలను సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడునాయుడు డిమాండ్ చేశారు. మండలంలో రాంబిల్లి, దిమిలి పీహెచ్సీలలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను మంగళవారం కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతం కంటే పని ఒత్తిడి విపరీతంగా పెరిగిందని, నాసిరకమైన ఫోన్లతో అనేక పనులు చేయమంటున్నారని, ఆ ఫోన్లు పనిచేయడం లేదని, సాంకేతిక లోపాలుంటే తమపై ప్రతి ఒక్కరు కోప్పడుతున్నారని ఆశా కార్యకర్తలు తమ గోడు వెళ్లబుచ్చారు. సచివాలయ సిబ్బందితోపాటు, మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది కూడా తమపై వేధింపులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.10వేలు జీతం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ఎన్నిటినో నిలిపివేసిందని, ఇలా అయితే మేము ఎలా బతకాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా దేముడునాయుడు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పని ఒత్తిడి తగ్గించాలని, నాణ్యమైన సెల్ ఫోన్లు అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే వారి సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు, పి మంగ, ఎం నూకరత్నం, ఆర్ తలుపులమ్మ, వెంకటలక్ష్మి, రామలక్ష్మి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అప్పగింత

ప్రజాశక్తి - యలమంచిలి

యలమంచిలి రామనగర్‌లోని టిడ్కో ఇళ్లు 432 మంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజు చేతుల మీదగా అప్పగించారు. మంగళవారం యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల సమావేశంలో ఇళ్ల తాళాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు సమకూర్చి అందజేయాలనే లక్ష్యంతోనే కాస్త ఆలస్యమైందని తెలిపారు. అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి మాట్లాడుతూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, నీటి శుద్ధి ప్లాంట్, సిమ్మెంట్ రోడ్లు వంటి సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. జాతీయ రహదారిని అనుకొని నిర్మించడంతో మంచి ఖరీదైన, విలువైన ఇళ్లుగా భావించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ వీరయ్య మాట్లాడుతూ నీటిసరఫరా, విద్యుత్ మీటరు మొదలైన పనులు ఇంకా మిగిలి ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ, టిడ్కో ఇంజనీర్లు అహ్మద్, అనూష, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపు గుప్తా, టౌన్ పార్టీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాస్, మేనేజరు డి.ప్రభాకరరావు, అక్కౌంట్స్ ఆఫీసర్ పుష్పవతి, రెవెన్యూ ఆఫీసర్ నీలిమ, టిపిఒ, వై లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ డి.అప్పారావు, నాయకులు దాసరి కుమార్, కోడిగుడ్డు రమణ, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అప్పగిస్తున్న ఎమ్మెల్యే

రైతులకు సాగు సాయం అందించాలని ధర్నా

ప్రజాశక్తి- కె.కోటపాడు

తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేలు చొప్పున సాగు సాయం అందించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యాన మండలంలోని పలు గ్రామ సచివాలయాల్లో మంగళవారం వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేచలపు కాసుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా ప్రతి రైతు రెండున్నర లక్షల రూపాయల భారంతో ఉన్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉండటంతో రైతులు సకాలంలో తమ ఉత్పత్తులను అమ్ము కోలేకపోతున్నారని తెలిపారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలని, కేరళ తరహాలో అన్ని రకాల పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులను 90శాతం సబ్సిడీతో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేవుడు బాబు, రెడ్డి అప్పలనాయుడు, పొంతపల్లి రామారావు, సిమునురు సూర్యనారాయణ, ఇల్లాకు రాము, శివ గణేష్, దమ్ము ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

స్వగ్రామాలకు చేరిన మృతదేహాలు

ప్రజాశక్తి-రాంబిల్లి : అచ్యుతాపురం ఎస్ఇజెడ్ సాహితీ ఫార్మా పరిశ్రమలో జూన్ 30న జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సోమవారం మృతి చెందిన బి.రామేశ్వర్, సమ్మెంగి అప్పారావు మృతదేహాలకు మంగళవారం పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామాలకు తరలించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు అందించే పరిహారంపై పరిశ్రమ యాజమాన్యం కంపెనీ లెటర్ హెడ్ మీద రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. తక్షణసాయంగా మృతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున మంగళవారం అందించారు. ఈ నెల 12వ తేదీలోపు మరో రూ.8లక్షలు, మిగిలిన రూ.25 లక్షలు ఆగస్టు 10న ఇవ్వడానికి యాజమాన్యం రాతపూర్వక పత్రం అందించింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము, బాధిత కుటుంబ సభ్యులు తరపున బి.ప్రసాద్, కర్రి శంకర్, బి.మహేష్, కంపెనీ యాజమాన్యం తరపున హెచ్ఆర్ సీతారాం, సూపర్‌వైజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



కంపెనీ ఇచ్చిన రాతపూర్వక హామీ పత్రం చూపుతున్న బంధువులు

అందుబాటులో పశుగ్రాస విత్తనాలు

ప్రజాశక్తి -అనకాపల్లి : రైతులకు కావలసిన పశుగ్రాస విత్తనాలు రాయితీపై అందించేందుకు అందుబాటులో ఉన్నాయని పశుసంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 21.55 టన్నుల జొన్న విత్తనాలు, 11.25 టన్నుల మొక్కజొన్న విత్తనాలు, 8.36 టన్నుల అలసందలు విత్తనాలు, 2 టన్నుల సజ్జ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 75 శాతం రాయితీపై 5 కిలోలు జొన్నవిత్తనాలు రూ.115కు, ఐదు కిలోలు మొక్కజొన్న విత్తనాలు రూ.85కు, మూడు కిలోల అలసందలు విత్తనాలు రూ.73.88కు కిలో సజ్జ విత్తనాలు రూ.24.50కు సరఫరా చేస్తున్నామని చెప్పారు. విత్తనాలు కావలసిన రైతులు భూమి పాస్ పుస్తకం నకలును దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో పశు వైద్య కేంద్రానికి తీసుకెళ్లి పొందాలని సూచించారు.



అప్పలనాయుడును సత్కరించిన బండారు తదితరులు

ఎరుకునాయుడుపాలెం
పాల సొసైటీ అధ్యక్షులుగా అప్పలనాయుడు

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని అసకపల్లి పంచాయితీ శివారు ఎరుకు నాయుడు పాలెం పాల సొసైటీ అధ్యక్షులుగా గవర అప్పల నాయుడు మంగళవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల సొసైటీ, పాడి రైతుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. అనంతరం టిడిపి పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు సత్యనారాయణ మూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బర్నికాన సాయినాథరావు, గవర అప్పారావు, గవర సత్యనారాయణ, ఈపు అప్పలరాజు, చల్లా అప్పలనాయుడు, రాపర్తి బాబూరావు, మొల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పరవాడ : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి పైలా వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి పైలా సన్యాసిరాజు అన్నారు. మండలంలోని భరణికం, తానం పంచాయతీల పరిధిలో మంళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని పలు ధ్రువపత్రాలను దరఖాస్తుదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు ప్రభుత్వ నుండి లబ్ది పొందే విధంగా ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. గత టీడీపీ పాలనలో నాయకులు సంక్షేమ పథకాలు కోసం ప్రజలను తమ ఇళ్ల చుట్టూ తిప్పించుకుని వారిని, నానా ఇబ్బందులు పెట్టే వారిని ఆరోపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, వైసిపి నాయకులు కోటాన రాము, చుక్క రామునాయుడు, కోన రామరావు, వెన్నెల సన్యాసిరావు, ఎంపీడీవో హేమ సుందరరావు, తహశీల్దారు కనకరావు, ఎమ్ఎల్ఓ హేమంత్ పాల్గొన్నారు.

దొరికిన ఐఫోన్‌ను అప్పగించిన వాలంటీర్

ప్రజాశక్తి - యలమంచిలి : అనకాపల్లి రైల్వే స్టేషన్లో రైలెక్కుతూ యాపిల్ ఐ ఫోన్‌ను ప్లాట్ ఫారం మీదనే ఒదిలేసిన వ్యక్తికి యలమంచిలి 10వ సచివాలయం వాలంటీరు దివ్య అప్పగించింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... రెండ్రోజుల క్రితం అనకాపల్లి రైల్వే స్టేషన్లో ప్లాట్ ఫారం మీద ఓ మొబైల్ యలమంచిలి రామనగర్‌కి చెందిన వ్యక్తికి కనిపించగా, దాన్ని తీసుకొని ఇంటికి చేరాడు. పదే పదే ఫోన్ మోగుతున్నా దాన్ని ఎలా ఆపరేట్ చేయాలో తెలియని ఆ వ్యక్తి తన కూతురు దివ్యకు చూపించాడు. కూతురు దివ్య యలమంచిలి ఎన్ఆర్‌కాలనీ సచివాలయంలో వాలంటీర్‌గా పనిచేస్తోంది. మిస్‌డ్ కాల్స్ చూసి తిరిగి ఫోన్ చేయగా అమరేందర్ అనే కాంట్రాక్టర్ ఫోన్ లిఫ్ట్ చేసి మొబైల్ పోగొట్టుకున్న సంగతి చెప్పాడు. దివ్య తన వివరాలు చెప్పి మంగళవారం సచివాలయానికి వచ్చిన అమరేందర్‌కు మహిళా పోలీసు వీరలక్ష్మి ఆధ్వర్యంలో రూ.70వేలు ఖరీదు చేసే యాపిల్ ఫోన్‌ను అందజేశారు. దివ్య నిజాయితీని మెచ్చుకున్న అమరేందర్ అక్కడున్న అందరికీ స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు.

స్వామి వివేకానందకు నివాళి

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక గొల్ల వీధిలో స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళ లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద తన ప్రసంగాలతో యువతరాన్ని మేల్కొల్పారని, దేశ భవిష్యత్తు యువతరం చేతిలో ఉందని చాటి చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, కుప్పిలి జగన్మోహన్, సూరే సతీష్, వెంకటరమణ పాల్గొన్నారు.

ఎంఇఒ-1గా లక్ష్మణరావు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-సబ్బవరం : సబ్బవరం మండల విద్యాశాఖాధికారిగా ఎస్.లక్ష్మణరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ రైల్వే హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఎంఈఓగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

ప్రజాశక్తి -అనకాపల్లి



ముద్దాయి యేసు

హత్య కేసులో ముద్దాయికి జీవిత కాలం ఖైదుతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ విశాఖ 12వ ఎడిజే కోర్టు తీర్పు వెలువరించింది. ఎస్పీ కార్యాలయం అందించిన వివరాల ప్రకారం... పాయకరావుపేట ఇందిరా కాలనీకి చెందిన బొల్లం రాజ్యలక్ష్మి తన భర్తతో విడిపోయి అదే గ్రామంలో ఉంటున్న తల్లితో నివాసముండేది. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన రావాడ యేసు రాజ్యలక్ష్మితో వివాహేతర సంబంధం పెట్టుకుని అదే గ్రామంలో లింగాల కాలనీలో సహజీవనం కొనసాగించారు. ఏడాది గడిచిన తర్వాత రాజ్యలక్ష్మిని అడ్డం తొలగించుకోవాలని ఉద్దేశంతో యేసు, అతని కుటుంబ సభ్యులు ప్రణాళిక వేశారు. ఈ నేపథ్యంలో 2015 అక్టోబర్ 1 అర్ధరాత్రి తమ ఇంటి పక్కనే ఉన్న పనస చెట్టుకు కట్టివేసి గొంతు నొక్కి, లోహపు కడియంతో ఆమెను బలంగా గడ్డం కింద కొట్టడంతో రాజ్యలక్ష్మి అక్కడికక్కడే చనిపోయింది. దీనిపై మృతురాలి తల్లికి స్థానికులు తెలియజేయడంతో ఆమె పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో నాడు ఫిర్యాదు చేసింది. ఈ కేసు విచారణ జరిగి నేరం రుజువు కావడంతో ముద్దాయి యేసుకు జీవితకాలం ఖైదుతో పాటు రూ.5 వేలు జరిమానా, కట్టని పక్షంలో మరో 3 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ 12వ ఎడిజె కోర్టు తీర్పు వెల్లడించింది. అడిషనల్ పీపీ వి.దేవానందరావు వాదనలు సమర్ధిస్తూ ఈ తీర్పును వెలువరించడం పట్ల జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ దర్యాప్తు అధికారులు, ఇన్‌స్పెక్టర్లు కె.వెంకట్రావు, జి.రాంబాబును, వాదనలు వినిపించిన అడిషనల్ పీపీని అభినందించారు.

రూ.5.27 కోట్లతో అభివృద్ధి పనులు

ఎం.అలమండ ఎంపిటిసి, మాజీ సర్పంచ్ వెల్లడి

ప్రజాశక్తి-దేవరాపల్లి



మాట్లాడుతున్న వెంకటరావు, లక్ష్మి

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సహాయ సహకారాలతో మండలంలోని ఎం.అలమండ గ్రామంలో రూ.5 కోట్ల 27 లక్షలతో పలు అభివృద్ధి పనులు జరిగాయని ఎంపిటిసి సభ్యులు పోతల వెంకటరావు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ శంకర్రావు తెలిపారు. మంగళవారం వారు గ్రామ సచివాలయం వద్ద స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జెజెఎం పథకం కింద కోటి 20 లక్షల రూపాయలతో ఇంటింటికి కుళాయిలు, రూ.40 లక్షలతో సచివాలయం భవనం, రూ.21.80 లక్షలతో ఆర్‌బికె భవనం, రూ.17.50 లక్షలతో విలేజ్ క్లినిక్ భవనం, రూ.10లక్షలతో అంగన్వాడీ కేంద్రం-2 భవనం నిర్మాణం చేసినట్లు వెల్లడించారు. నూతనంగా రామాలయం నిర్మాణానికి ఎంపీ లాండ్స్ కింద రూ.10 లక్షలు, టిటిడి తరపున రూ.10 లక్షలు మంజూరు చేయించినట్లు చెప్పారు. భవన నిర్మాణ కార్మిక కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు, బ్రహ్మంగారి కమ్యూనిటీ హాల్‌కు రూ.2 లక్షలు, గొర్ల వీధిలో కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు, గవర వీధిలో కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు, గొర్ల వీధిలో సిసి రోడ్డు, కల్వర్టుకు రూ.5లక్షలు, ఎస్సీ కాలనీలో సీసీ, డ్రైనేజీ నిర్మాణానికి రూ.5 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. గ్రామంలో రూ.20 లక్షలతో సిసి రోడ్డు, రూ.2.30 కోట్లతో ఎం.అలమండ- తారువ తారురోడ్డు నిర్మాణ చేసినట్లు పేర్కొన్నారు. ఎం.అలమండ - మామిడిపల్లి మూడు కిలోమీటర్ల రోడ్డు విస్తరణ చేసి, తారు రోడ్డు నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఇలా అనేక విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే సహకరించాల్సింది పోయి, టిడిపి నాయకులు అభివృద్ధి ఎక్కడ అని అడగడం సిగ్గుచేటని పేర్కొన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని టిడిపి నాయకులకు సవాల్ విసిరారు. ఉపముఖ్యమంత్రిని విమర్శిస్తే టిడిపి నాయకులను ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

సమస్యలను తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తా : ఎఇ

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలో విద్యుత్ సమస్యలు ఎక్కడున్నా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎలక్ట్రికల్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని మర్రివలస, శృంగవరం, గొండుపాలెం గ్రామాల్లో పాడైపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సిపిఐ నాయకులు పరిశీలించి, సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఎలక్ట్రికల్ ఎఇ చంద్రశేఖర్ స్పందించారు. మర్రివలస, శృంగవరం, గొండుపాలెం గ్రామాలలో మరమ్మతులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్లను మంగళవారం తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఇ చంద్రశేఖర్ మాట్లాడుతూ మూడు గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురైన విషయం రైతులు తమకు తెలియజేసిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని చెప్పారు.



కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వేస్తున్న దృశ్యం



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సంధ్యారాణి

మల్లంలో 'ఫ్యామిలీ ఫిజీషియన్'

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలోని మల్లం గ్రామంలో తురకలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యాన మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 63 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు క్రమ పద్ధతిలో ఆహారపు అలవాట్లను వుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయితీపై కూరగాయలు అందించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : టమాటా, అల్లం, మిర్చి ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకడంతో సామాన్యుడు కొనలేని పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం రైతు బజార్ల ద్వారా రాయితీపై అందించాలని ఉత్తరాంధ్ర చర్చ వేదిక నాయకులు బుద్ద రాజేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వేసవిలో ఎండలు తీవ్రతకు టమాటా, అల్లం, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో పది రోజుల నుంచి అల్లం కిలో రూ.250, మిర్చి రూ.200, టమాటా రూ.130 నుంచి రూ.150కు మార్కెట్లో అమ్ముతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు బజార్ల ద్వారా టమాటాతో పాటు అల్లం, మిర్చి కూడా కిలో రూ.50కు అమ్మాలని కోరారు. అనకాపల్లి నియోజకవర్గంలో రైతు బజార్లు లేని నేపథ్యంలో మార్కెడ్, డిసిఎంఎస్, బెల్లంమార్కెట్ ద్వారా వాటిని రాయితీపై అందించాలని డిమాండ్ చేశారు.

రాయితీపై గడ్డి విత్తనాలు

ప్రజాశక్తి- కశింకోట : పశు, జీవాల పోషణకు రాయితీపై గడ్డి విత్తనాలు అందిస్తున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కరుణాకర్‌రావు తెలిపారు. మండలంలోని నరిశింగబిల్లి పశువైద్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషకులకు రాయితీపై గడ్డి విత్తనాలు అందిన్నామని, 200 కేజీలు మొక్కజొన్నలు, 50 కేజీలు జొన్నలు ఆర్‌బికెల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మొక్కజొన్నలు 5కేజీల ధర రూ.460కాగా, ప్రభుత్వం 75శాతం సబ్సిడీపై రూ.115కు, జొన్నలు 5కేజీల ధర రూ.340కాగా రూ.85కు ఇవ్వనున్నట్లు తెలిపారు. సంపూర్ణ మిశ్రమ దాణా కేజీ రూ.15.80 ఉండగా 60 శాతం సబ్సిడీతో రూ.6.50 అందిస్తున్నట్లు చెప్పారు. పశువులు, జీవాలు, కోళ్ళ వంటి వాటి పెంపకంపై అవగాహన కల్పించే పశు,మత్స్య దర్శిని పుస్తకాన్ని అందించేందుకు పేర్లు నమోదు చేయించాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో పాడి పశువుల్లో వచ్చే వ్యాధులపై రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, పశు బీమా చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ చైతన్యమణి, ఏహెచ్‌ఏ అశ్విని, రూపవతి, రాజేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

'జగన్ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు'

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. స్థానిక రింగ్ రోడ్డులోని వైసిపి ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని పూర్తిస్థాయిలో బలపేతం చేసేందుకు మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, జెడ్‌పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచ్‌ల సమన్వయంతో కృషి చేస్తామని చెప్పారు. కార్యకర్తల బాధ్యతలపై త్వరలోనే విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేష్‌కు బీసీలపై ఇటీవల ప్రేమ పెరిగిందని, ఎన్నికల ముందే వారికి బీసీలపై ప్రేమ పుట్టుకొస్తుందని విమర్శించారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదన్నారు. గతంలో టిడిపి మేనిఫెస్టోలో ఎన్ని అమలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. టిడిపి మినీ మేనిఫెస్టో పట్ల ప్రజలు అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లే అనురాధ, ఎంపీపీ గొర్లి సూరిబాబు, డాక్టర్ విష్ణుమూర్తి, కొణతాల మురళీకృష్ణ, బొడ్డేడ శివ, జాజుల రమేష్, దాడి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కోట్లాది నిధులతో గ్రామాల అభివృద్ధి

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి-మాడుగుల:కోట్లాది రూపాయలతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. మంగళవారం ఆవురువాడ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆవురువాడ పంచాయతీ పరిధిలో రూ.2.97 కోట్లతో జగనన్న ఇళ్ల నిర్మాణాలు, 2.7 కోట్లతో ఇంటింటికీ మంచి నీరు సరఫరా పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, సామూహిక సీమంతంలో పాల్గొన్నారు. గ్రామాలలో వివిధ సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెదబాబు, వైస్ ఎంపిపిలు రాజారామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




పథకాలను వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి



తనిఖీలు చేపడుతున్నవిజిలెన్స్ అధికారులు

రంగు రాళ్ల క్వారీలో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి -గొలుగొండ: రెండు నెలల క్రితం సాలికి మల్లవరం రంగురాళ్ల క్వారీలో జరిగిన అక్రమ తవ్వకాలపై స్టేట్ విజిలెన్స్ డి ఎఫ్ఓ రవిశంకర్ శర్మ మంగళవారం విచారణ నిర్వహించారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు లోకాయుక్తలో చేసిన ఫిర్యాదుతో విచారణకు వచ్చినట్లు రవి శంకర్ శర్మ తెలిపారు. క్వారీలో తవ్వకాలు జరిగిన విధానం పై విచారిస్తున్నట్లు చెప్పారు. క్వారీ ప్రాంతాన్ని సందర్శించి మట్టి తవ్వకాలను పరిశీలించారు. సాలికి మల్లవరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్‌తో పాటు మరి కొంతమందితో మాట్లాడారు. క్వారీలో అక్రమ తవ్వకాలకు పాల్పడిన వ్యక్తులు, వినియోగించిన యంత్రాలు, ఎంత లోతు మేర తవ్వకాలు జరిపారన్న అంశాలపై పలు కోణాల్లో విచారణ చేపట్టారు. అదే రోజున స్ట్రైకింగ్ ఫోర్స్ గస్తీ సిబ్బంది విధులను ఎందుకు నిలిపారన్నదానిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి కె.వి రమణ, సిబ్బంది పాల్గొన్నారు.



విత్తనాలు ఇస్తున్న వైస్ ఎంపిపి

రైతులకు విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో రైతులకు రాయితీపై విత్తనాలను మంగళవారం వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం అందజేశారు..స్థానిక రైతు భరోసా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో రత్నం మాట్లాడుతూ, గతంలో రైతులు విత్తనాలకు మండల కేంద్రానికి, లేదా దగ్గరలోని పట్టణానికి వెళ్లి తెచ్చుకోవాల్సి వచ్చేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలను అందజేస్తున్నారన్నారు. సందర్భంగా 146 మంది రైతులకు 206 బస్తాల రాయితీ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజాల నాగరత్నం, నాయకులు ఇన్నం రమణ, గజాల సూరిబాబు, కార్యదర్శి కొండారావు పాల్గొన్నారు.

ఒటిఎస్‌పై దుమారం

-ఎమ్మెల్యేను నిలదీసిన లబ్ధిదారులు

ప్రజాశక్తి -కోటవురట్ల:జగనన్న శాశ్వత గృహ హక్కు పథకం (ఓటిఎస్) కింద రూ.10వేలు చెల్లించినా నేటికీ గృహ హక్కు పత్రాలు అందజేయలేదని మండల కేంద్రంలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావును గ్రామస్తులు నిలదీశారు. 10వేలు చెల్లించి నాలుగు సంవత్సరాలు పూర్తికా వస్తున్న నేటికీ హక్కు పత్రాలు అందజేయలేదని పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేయగా స్థానిక నాయకులు కల్పించుకొని అమరావతి వెళ్లి చేయిస్తామని వ్యంగ్యంగా మాట్లాడడంతో డబ్బులు ఇక్కడ చెల్లిస్తే అక్కడ చేయించడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ సచివాలయ అధికారులకు వెంటనే వాళ్లకి హక్కు పత్రాలు అందజేయాలని సూచించారు.మంజూరు చేసిన కాలనీ ఇల్లు సైతం కొందరు నాయకులు చేతులు మారుస్తూ అమ్మకాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో తాగునీరు, పారిశుధ్య పట్ల ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, స్థానిక సర్పంచ్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



సమస్యలను చెపుతున్న గ్రామస్తులు

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

-మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -రావికమతం: మండలంలో కవ్వగుంట గ్రామంలో అల్లాడ శివరాం పొలంలో వ్యవసాయ బోర్ డ్రిల్లింగ్ చేస్తుండగా పిడుగు పడడంతో అక్కడికక్కడే ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇరువురికి స్వల్ప గాయాలపాలయ్యారు. స్థానికుల కథనం ప్రకారం.. బుడ్డి బంద గ్రామానికి చెందిన ప్రైవేట్ డైరీ ఫారం నడుపుతున్న యజమానులు సొంత వ్యవసాయ పొలంలో మంగళవారం కొత్తగా బోర్ తీయడానికి డ్రిల్లింగ్ మిషన్‌తో పనులు చేపడుతున్నారు. రెండో బోర్ తీసే సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. ఈ సమయంలో డ్రిల్లింగ్ మిషన్ పై పిడుగు పడింది. పక్కనే ఉన్న ఒడిశా రాష్ట్రానికి చెందిన సింగం మండవి (200 సంఘటన స్థలంలోనే మృతి చెందగా, చత్తీస్ ఘడ్ కి చెందిన సురేష్ కుంజాకు తీవ్ర గాయాలయ్యాయి. రావికమతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సురేష్ కుంజాను అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించాలని సూచించారు.



సూర్యవతికి నివాళి అర్పిస్తున్న ప్రభావతి, తదితరులు

సూర్యవతికి ఘన నివాళి

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో ఎన్ గదబపాలెం స్థానిక ఐద్వా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా రాష్ట్ర నేత మానికొండ సూర్యవతి వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి మాట్లాడుతూ, మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఈ నెల 28 నుండి ఆగస్టు 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర జరుతుందన్నారు.. ఈ యాత్రను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేవీ సూర్యప్రభ, స్థాని గ్రామ కమిటీ సెక్రటరీ జి.లక్ష్మి, సి.మంగ, యువజన నాయకుడు శివ, లక్ష్మణరావు లోవ రాణి పాల్గొన్నారు.



కిట్ అందిస్తున్న కృష్ణ

క్రికెట్ కిట్ పంపిణీ

ప్రజాశక్తి-మాడుగుల:మండలంలోని జెడి పేట జన సైనికులకు జనసేన నేత రాయపురెడ్డి కృష్ణ మంగళవారం క్రికెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీకి అండదండలు ఇస్తున్న జన సైనికులకు ఇటువంటి ప్రోత్సాహకం అందించడం ఎంతో అవసరమని అన్నారు. ఇప్పటికే మండలంలోని అనేక గ్రామాల యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లు అందించడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి పశువులకు టీకాలు

ప్రజాశక్తి- మాడుగుల: ఈనెల5వ తేదీ నుండి ఈనెల 20 తేదీ వరకు పశువులకు బ్రూ సెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్టు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు చిట్టి నాయుడు తెలిపారు. రైతులు సమీప ఆర్‌బికె లలోని పశు వైద్య సహాయకులను సంప్రదిం చాలని కోరారు.

చీడికాడ:ఈనెల 5వ తేదీ నుండి 20 తేదీ వరకు పశువులకు ఉచిత బ్రు సెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు వేస్తామని చీడికాడ పశు వైద్యాధికారి గాయత్రీ దేవి, పశు వైద్య సహాయ సంచాలకులు చిట్టినాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, పాడి రైతులు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రం వద్ద గ్రామ పశు వైద్య సహాయకులను సంప్రదించాలని తెలిపారు.





వేలంపాట నిర్వహిస్తున్న తహసీల్దార్ అంబేద్కర్

పిడిఎస్ బియ్యం వేలం

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని పలు ప్రాంతాల్లో 6 ఏ కేసుల్లో పట్టుబడ్డ పిడిఎస్ బియ్యంను స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద తహసీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు. 665.90 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను కిలో 23 రూపాయలు చొప్పున 13లక్షల 80 వేలకు కే.సతీష్ వేలంపాటలో దక్కిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి అప్పల నాయుడు పాల్గొన్నారు..

6 నుంచి రేబిస్ టీకాలు

ప్రాంతీయ పశువైద్యులు రాంబాబు

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్: ఈనెల 6వ తేదీ నుంచి పెంపుడు కుక్కలకు టీకాలు వేయడం జరుగుతుందని ప్రాంతీయ పశువైద్యులు రాంబాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పెంపుడు కుక్కలకు ర్యాబిస్ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించాలని సూచించారు. రాబిస్ వ్యాధి అతి సూక్ష్మాతి సూక్ష్మమైన సూక్ష్మజీవి వస్తుందని తెలిపారు. మనుషులు లేదా జంతువులను కుక్కలను కరిచినప్పుడు ఈ వ్యాధి సోకుతుందని, ఈ వ్యాధి సోకకుండా కుక్కలకు ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. స్థానిక పశువైద్యశాలలో టీకాలు అందుబాటులో ఉంటాయని ఉచితంగా వేస్తామన్నారు. ఈ టీకా బయట కొన్నట్లయితే సుమారు రూ.150 వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని అన్నారు.



హాజరైన వైద్యులు

చోద్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో చోద్యం సెంటర్లో శ్రీ వరలక్ష్మి మెడికల్స్ అండ్ హెల్త్ సెంటర్, లింగంపేట సర్పంచ్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు మల్లికార్జునరావు, వరప్రసన్న వైద్య సేవలు అందించారు. లింగంపేట, చోద్యం, గాధంపాలెం, గింజర్తి, కంఠారం, బాలారం గ్రామాల ప్రజలు సుమారు 100మంది తరలివచ్చారు.

ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ నరేష్ సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ నరేష్‌ను మంగళవారం పిఆర్‌టియు సంఘ ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యా ప్రమాణాలను పెంచేలా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు యూనియన్ ప్రతినిధులు రమణ, శివాజీ, దవరశింగి సన్యాసిరావు, ఎన్.వి ఎస్.ఆచార్యులు, చోడిశెట్టి సత్యనారాయణ, సుందరరావు, సీ.హెచ్. ప్రసాద్, రమేష్, రవి గోపి, బి.వి.రమణ, శ్రీను, నాగేశ్వరరావు, నాగదుర్గ, ప్రసాద్ పాల్గొన్నారు.



ఎంఈఓ నరేష్ ను కలిసిన ఉపాధ్యాయులు

స్వావలంబన కార్డులకు..

6న భవిత కేంద్రంలో ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి -రావికమతం:మండలంలో ప్రత్యేక అవసరాల పిల్లలందరికీ దివ్యాంగుల స్వావలంబన కార్డులు (యు.డి.ఐ.డి) పొందేందుకు రావికమతం భవిత కేంద్రంలో ఈనెల 6న ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వం నుండి అన్ని రకాల సౌకర్యాలు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల సాధికారత విభాగం, సామాజిక న్యాయం -సాధికారిక మంత్రిత్వ శాఖ నూతనంగా స్వావలంబన కార్డులు (యూ.డి.ఐ.డి) అందజేస్తుందని తెలిపారు.దివ్యాంగుల జాతీయ గుర్తింపు కార్డు ద్వారా బస్సు పాసులు, రైల్వే పాసులు, ఉపకరణాలు, అలవెన్సులు, వివిధ రకాల రాయితీలను ఉచితంగా పొందవచ్చు అని అన్నారు. దివ్యాంగులందరూ యొక్క ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, రేషన్ కార్డు, పెన్షన్ కార్డు, రెండు ఫోటోలు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, జెరాక్స్ లు తీసుకొని భవిత కేంద్రానికి ఈనెల 6దీన హాజరు కావాలని వారు కోరారు.



మహాలక్ష్మి నాయుడు

వాడవాడలా అల్లూరి జయంతి

ప్రజాశక్తి-యంత్రాంగం

అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు, అధికారులు ఘనంగా నివాళి అర్పించారు. అనకాపల్లి, విశాఖపట్నంలో జిల్లాల్లోని ఆయా మండలాల్లో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు.

గొలుగొండ: మండలంలోని కృష్ణ దేవి పేటలో ఉన్న అల్లూరి ఘాట్ వద్ద మంగళవారం ఘన నివాళులు అర్పించారు. అల్లూరి సమాధి వద్ద స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు పార్కులో అల్లూరి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేశారు. ఏఎంసీ చైర్మన్ చిటికెల బాస్కరనాయుడు, జడ్పీటీసీ సభ్యులు సుర్ల వెంకట గిరిబాబు, ఎంపీపీ మణికుమారి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సర్పంచ్ లోచల సుజాత, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు, ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్, వైస్ ఎంపీపీలు సుర్ల ఆదినారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఏఎసి చైర్మన్ కొల్లు సత్యనారాయణపాల్గొన్నారు.

అల్లూరి చిహ్నాలు కాపాడడంలో వైసిపి ప్రభుత్వంకు నిర్లక్ష్య వైఖరి తగదని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న యువసేన అధ్యక్షుడైన చింతకాయల రాజేష్ ఘాటుగా విమర్శించారు. అల్లూరి ఘాట్ వద్ద ఆయన ఘన నివాళు లర్పించారు. సుమారు 250 బైకులపై తెదేపా నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా అల్లూరి ఘాటుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ జెడ్పిటిసి చిటికల తారక వేణుగోపాల్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పెట్ల నారాయణమూర్తి, భీమిరెడ్డి సత్తిబాబు, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సుర్ల బాబ్జి పాల్గొన్నారు.

క్షత్రియ సేవ సమితి ఆధ్వర్యంలో అల్లూరి కాంస్య విగ్రహానికి, సమాధులకు క్షత్రియ సేవా సమితి సభ్యులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లల బాబురావు పాల్గొన్నారు.

చీడిగుమ్మల, చోద్యం, పాత కృష్ణ దేవి పేట గ్రామాల్లో అల్లూరి విగ్రహాలకు సిపిఐ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుబాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎల్వి రమణ, ఏఐవైఎఫ్ నాయకులు రాధాకృష్ణ సిపిఐ మండల కార్యదర్శి మేక భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల: అల్లూరి సీతారామరాజు 125 జయంతి వేడుకలు మాడుగుల లో ఘనంగా జరిగాయి. బస్ స్టాండ్ వద్ద మన్యం జ్యోతి సేవా సంఘం సభ్యులు గౌరిపట్టపు వెంకట రమణ అధ్వర్యంలో నివాళులు అర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శాస్త్రి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

నక్కపల్లి:అల్లూరి సీతా రామరాజు విగ్రవిష్కరణతో తన జన్మ ధన్యమైందని ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు.మాజీ ఎమ్మెల్యే అశోక్ బాబు, ఎంపీడీవో సీతారామరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, తహసీల్దార్ అంబేద్కర్, ఈవో పిఆర్డి వెంకటనారాయణ, ఎంపీపి రత్నం, జెడ్పీటీసీ కాసులమ్మ, వైస్ ఎంపిపి లు నానాజీ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేస్తాం

నర్సీపట్నంటౌన్:అల్లూరి సీతారామరాజు ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అన్నారు. అస్థానిక ఆర్డిఓ కార్యాలయంలోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మాట్లాడారు.పట్టణ వైసీపీ అధ్యక్షుడు యాకా శివ, 6వ వార్డ్ వైసిపి ఇన్చార్జ్ యాదగిరి శేషు, నర్సీపట్నం వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జ చామంతుల సురేష్, ఆదినారాయణ, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జానకిరామయ్య, పాల్గొన్నారు.

ఎస్.రాయవరం:మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరికి నివాళి అర్పించిన వారిలో వైసిపి నాయకులు కర్రి శీను బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు బండి నాగేశ్వరరావు, గేదెల నాయుడు ఉన్నారు.

అనకాపల్లి : అల్లూరి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి యువత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో ఎస్పీ మురళీకృష్ణతో కలిసి అల్లూరి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.వెంకటరమణ, అడిషనల్ ఎస్పీ బి.విజయభాస్కర్, అభిరామ్‌సింగ్ రాణా, ఏటిడబ్ల్యుఓ నాగ శిరీష, ఏబీసీడబ్ల్యుఓ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు. తుమ్మపాల గ్రామంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు, పేదలకు బట్టలు పంపిణీ చేశారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు పాల్గొన్నారు. స్థానిక ఎఎంఎఎల్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ జయరాజు అల్లూరి చిత్ర పటానికి పూలమాల వేశారు. స్థానిక గూడ్స్ షెడ్ సాయిబాబా గుడి వద్ద అల్లూరి విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ వేర్వేరుగా నివాళులర్పించారు.

చోడవరం : గోవాడలో అల్లూరి విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పూలమాల వేశారు. సిపిఐ నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నివాళు లర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యారావు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట:రాజాంలో అల్లూరి విగ్రహానికి గ్రామస్తులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నాగులాపల్లి సత్యనారాయణ, యండపల్లి సత్యారావు, మాజీ ఎంపీటీసీ మరిశా సతీష్ పాల్గొన్నారు. రాజాంలో సామాజిక కార్యకర్త ఆకుల నాగేశ్వరరావు అల్లూరి, వంగవీటి చిత్రపటాలకు పూలమాలలు వేశారు.

మధురవాడ:అల్లూరి జయంతిని పురస్కరించుకుని రుషికొండలోని గిరిజన సాంస్కృతికపరిశోధన శిక్షణ భవన్‌లో అల్లూరి విగ్రహానికి ఉపముఖ్యమంత్రి రాజన్నదొర, అరకు ఎంపీ గొట్టేటి మాధవి నివాళులర్పించారు. గాం గంటందొర, గాం మల్లుదొర విగ్రహాలను ఆవిష్కరించారు. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిసిసి చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, డైరెక్టర్ రవీంద్రబాబు., ఇడి చిన్నబాబు. నాగరాజు పాల్గొన్నారు.

పద్మనాభం: మండలంలోని పాండ్రంగిలో అల్లూరి, అల్లూరి మాతృమూర్తి నారాయణమ్మ విగ్రహాలకుభీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పూలమాలలు వేసి నివాళులర్పించారు

అల్లూరి పోరాటస్ఫూర్తితో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ

సీతమ్మధార:విప్లవవీరుడు అల్లూరి పోరాట స్ఫూర్తితో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందామని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ పిలుపునిచ్చారు. సీతమ్మధారలో అల్లూరి విగ్రహనికి సిపిఎం నాయకులు అనపర్తి అప్పారావు, పి.వెంకటరావు, కె.కుమారి, బాలకష్ణ, జివిరమణ, నాయుడు, శివనాగేశ్వరరావు, పివి రమణ నివాళులర్పించారు

సీతమ్మధార జంక్షన్‌లో, అల్లూరి విగ్రహానికి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కె.కె రాజు, క్షత్రియ పెద్దలు నివాళులర్పించారు.

మధురవాడ : గణేష్‌నగర్‌లో అల్లూరి విగ్రహానికి పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్, సిపిఐ మధురవాడ నగర కార్యదర్శి వి. సత్యనారాయణ నివాళు లర్పించారు. కొమ్మాది కూడలి వద్ద సిపిఎం కార్యాలయంలో సిఐటియు నేతలు డి అప్పలరాజు, రాజకుమార్ అల్లూరికి నివాళులర్పించారు.



నివాళి అర్పిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

భీమునిపట్నం :మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరికి ఎంపిపి డి వాసురాజు, జెడ్‌పిటిసి గాడు వెంకటప్పుడు, దాకమర్రి ఎంపిటిసి చెల్లూరి నగేష్ బాబు, ఎంపిడిఒ పి వెంకటరమణ, బీచ్‌లోని అల్లూరి పార్కులో వైసిపి మూడో వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నరసింగరావు, వి కొండబాబు, మాజీ కౌన్సిలర్ కె ఎల్లాజీ నివాళులర్పించారు.

శాఖా గ్రంథాలయంలో టిడిపి మూడోవార్డు కార్పొరేటర్ అప్పలకొండ, నూకరాజు, స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆర్‌ఎస్‌ఎన్‌మూర్తి, నరసింగరావ్, అప్పలనాయుడు, శ్రీనివాసవర్మ అల్లూరికి నివాళులర్పించారు

తగరపువలస : జిఆర్ భవన్‌లో సిపిఐ, ట్రేడ్ యూనియన్ నాయకులు అల్లు బాబూరావు, ఎం అప్పలరాజు, కె ఈశ్వరరావు, టి సోమరాజు, సిహెచ్ నర్సింహులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెందుర్తి : 97వ వార్డు, సుజాతనగర్ గిరిప్రసాద్ నగర్ సిపిఐ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు శ్రీనివాసరావు పూలమాలలు వేశారు.

ఉక్కునగరం : 87వ వార్డు లక్ష్మీపురంలో అల్లూరి విగ్రహానికి టిడిపి జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి,బొండా జగన్నాధం (జగన్) నివాళులర్పించారు.

ఆరిలోవ : సిఐటియు ఆధ్వర్యంలో జూపార్కు వద్ద అల్లూరి చిత్రపటానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కె.సత్యనారాయణ,పైడిరాజు, నర్సింగరావు పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో 13వ వార్డు శ్రీకృష్ణాపురంలో గల అల్లూరి విగ్రహానికి ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.విమల నివాళులు అర్పించారు. ముడసర్లోవ రోడ్డు దీనదయాల్‌పురం పభుత్వ పరిశీలన గృహంలో అల్లూరి చిత్రపటానికి డిసిపి(క్రైమ్) నాగేంద్ర, ఎపిపి ప్రమీల నివాళులు అర్పించారు.

ఎపిఇపిడిసిఎల్‌లో



కెడిపేటలోని అల్లూరి సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

సీతమ్మధార : అల్లూరి జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో అల్లూరి చిత్రపటానికి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పథ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, ఎవివి.సూర్యప్రతాప్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చి రవికుమార్, వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, ఓ.సింహాద్రి, జె.శ్రీనివాసరావు, ఎం.రవీంద్ర, పి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

49వ వార్డు పరిధిలోని ఎఎస్‌ఆర్.నగర్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జివిఎంసి మేయర్ గొలగాని హరివెంకటకుమారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ తదితరులు నివాళు లర్పించారు.

టిడిపి కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యాన పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, నాయకులు విఎస్‌ఎన్.మూర్తి యాదవ్, చిక్కాల విజయబాబు, రాజమండ్రి నారాయణ, విల్లూరి చక్రవర్తి, ఈతలపాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎంవిపి కాలనీ : బీచ్ రోడ్ పార్కు హోటల్ వద్ద అల్లూరి విగ్రహానికి జివిఎంసి మేయర్ గొలగాని హరివెంకటకుమారి, కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ పూలమాలవేసి నివాళులర్పించారు.


నివాళి అర్పిస్తున్న లోకనాథం, నాయకులు

అల్లూరి స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమిద్దాం
సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి-అనకాపల్లి:

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పిలుపునిచ్చారు. అల్లూరి జయంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళవారం అల్లూరి చిత్రపటానికి లోకనాథం, సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం పోరాడే క్రమంలో బ్రిటీష్ వారి ఆయుధాలను స్వాధీనం చేసుకొని వారికి ఎదురొడ్డిన సింహస్వప్నం అల్లూరి అని కొనియాడారు. నేటి పాలకులు అల్లూరి స్ఫూర్తికి విరుద్ధంగా గిరిజనుల హక్కులు, చట్టాలను తుంగలో తొక్కుతున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జి.కోటేశ్వరరావు, ఆర్.శంకరరావు, వివి.శ్రీనివాసరావు, అల్లు రాజు, కె.ఈశ్వరరావు, పి.చలపతి, బి.నూకఅప్పారావు, సిహెచ్.శివాజీ పాల్గొన్నారు.

అనకాపల్లి : డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక శ్రీకన్య, సాయి కుల్వంత్ కళాశాలల్లో అల్లూరి చిత్ర పటాలకు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు కెవివి.సత్యనారాయణ, కామరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు వివి.శ్రీనివాస్, పాంగి చలపతి, శివాజీ, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అల్లూరి చిత్ర పటానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణరావు, విద్యార్థులు పాల్గొన్నారు

పరవాడ : సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ ఫార్మాసిటీలో అల్లూరి చిత్రపటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కర్రి పోతినాయుడు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పల్లా చిన్నారావు, కరగాని పైడిరాజు, ముదిరెడ్ల రాము, వై.అప్పారావు, సీర అప్పలరాజు, వై.వెంకట్రావు, అక్కునాయుడు దేవుడు, పాల్గొన్నారు.

బ్రిటీష్ పోలీసుల దౌర్జన్యాలను ఎదురొడ్డిన అల్లూరి
మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : గిరిజనులపై బ్రిటీష్ పోలీసులు చేస్తున్న దౌర్జన్యాలు, దోపిడీకి చలించిపోయి వారి చేత విల్లంబులు, ఆయుధాలు పట్టించి తిరుగుబాటు చేయించిన క్రమంలో ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ పేర్కొన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సభ మంగళవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి అల్లూరి సీతారామరాజు ట్రస్టు కోశాధికారి, విజ్ఞాన కేంద్రం ఇన్‌ఛార్జి విఎస్.పద్మనాభరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభనుద్దేశించి ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు పుట్టింది మోగల్లు కాగా, పెరిగింది, చదివింది విశాఖపట్నంలోనే అని తెలిపారు. బ్రిటీష్ పోలీసుల దోపిడీపై ఆనాడు అల్లూరి సీతారామరాజు పోరాటం చేయిస్తే నేడు మోడీ ప్రభుత్వం అటవీ భూముల్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ, గిరిజనులను నిర్దాక్షిణ్యంగా వెళ్లగొడుతోందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రంలో లక్ష మంది గిరిజనులను నిర్వాసితులుగా మార్చుతున్న పరిస్థితికి వ్యతిరేకంగా, అల్లూరి స్ఫూర్తితో పోరాడటమే ఆయన కిచ్చే నిజమైన నివాళనారు. ఈ కార్యక్రమంలో జిఎస్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఈ సందర్భంగా స్త్రీలలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కోసం మహాత్మా గాంధీ కేన్సర్ హాస్పిటల్, అల్లూరి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మహాత్మా గాంధీ కేన్సర్ హాస్పిటల్ ఆంకాలజిస్ట్ వి.సుబత్, గైనిక్ ఇన్‌ఛార్జి డాక్టర్ వి.సుభద్ర, డాక్టర్ భవాని, ఎఒ రమాశంకర్ కేన్సర్ నిర్ధారణ పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. అల్లూరి వైద్య విభాగం బాధ్యులు, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు నాయకత్వంలో కెవిపి చంద్రమౌళి, వై.శ్రీనివాసు, మీసాల హరి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. 30 మంది మహిళలు కేన్సర్ టెస్ట్‌లు చేయించుకున్నారు.